ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -270 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం 14 జనవరి 2026

# స్కిల్ డెవలప్మెంట్ కేసు క్లోజ్...!

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు భారీ ఊరట!

**స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నిధుల దుర్వినియోగం ఆరోపణలతో కేసు**

**ఈ కేసులో 53 రోజుల పాటు జైల్లో ఉన్న చంద్రబాబు**

**కేసును కొట్టేసిన విజయవాడ ఏసీబీ కోర్టు**



**అమరావతి,జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయనతో పాటు మరో 36 మందిపై నమోదైన క్రిమినల్ కేసును విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం కొట్టివేసింది. కేసులో ఎలాంటి సాక్ష్యాధారాలు లభించలేదని, ఇది 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ష (వాస్తవ దోషం) అని నిర్ధారిస్తూ రాష్ట్ర నేర పరిశోధన విభాగం (సీఐడీ) దాఖలు చేసిన తుది నివేదికను న్యాయస్థానం ఆమోదించింది. ఈ నిర్ణయంతో నిందితులపై ఉన్న అభియోగాలన్నీ రద్దయ్యాయి.గత ప్రభుత్వ హయాంలో ఇదే కేసులో 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబును సీఐడీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మిగతా 2లో...

---




## పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

**గిగ్ వర్కర్లపై ఒత్తిడి తగ్గించే విధంగా కీలక నిర్ణయం**

న్యూఢిల్లీ,**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
టెన్ మినట్స్ ఛాలెంజ్‌పై కేంద్రం తీవ్రంగా స్పందించింది. దీనిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల బ్లింకిట్, జెప÷–టో ఇతర క్విక్ కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు కేవలం పది నిమిషాల్లో డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై గిగ్ వర్కర్స్(డెలివరీ ఏజెంట్స్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రిపేర్, ట్రాఫిక్ వల్ల తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు. మిగతా 2లో...

---





## నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు...

**కుటుంబ సభ్యులతో కలిసి సంబరాల్లో సీఎం చంద్రబాబు,లోకేశ్ సందడి**


**ముగ్గుల పోటీలు, విద్యార్థుల క్రీడలను తిలకించిన నేతలు**

**గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన చంద్రబాబు, భువనేశ్వరి**



చంద్రగిరి ,**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీ సీఎం చంద్రబాబు స్వగ్రామం నారావారిప్లలెలో సంక్రాంతి సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. ఈ సంబరాల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి లోకేశ్, నారా బ్రాహ్మణి, దేవాంశ్, బాలకృష్ణ సతీమణి వసుంధర, తేజస్విని, శ్రీభరత్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రజలతో కలిసి సరదాగా గడిపారు. తన నివాసం ముందున్న మైదానంలో చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించినమిగతా 2లో...

---



## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

**ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే**

**అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి**

**వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే**

2లో.

---

### సీఎం, మంత్రి, ఐఏఎస్ అధికారిణిపై పోస్టులు...

## సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు

**అవమానకరమైన కంటెంట్‌పై నమోదైన రెండు కేసుల విచారణకు ప్రత్యేక బృందం**

**హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు**

**సీఎం మార్ఫ్ ఫొటో, ఐఏఎస్ అధికారిణిపై ఫేక్ న్యూస్ కేసులపై దర్యాప్తునకు ఆదేశాలు**

**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఓ మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అవమానకరమైన, అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ చేసిన రెండు కేసుల దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసుల లోతైన విచారణ కోసం డీజీపీ శివధర్ రెడ్డి 8 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు మిగతా 2లో...



---

## తెలుగు లోగిళ్లలో భోగి.భాగ్యం!

**భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం.**

**భోగిపళ్లు పోయడం తెలుగువారి ఆచారం**

7లో.



---




ప్రజా రిపబ్లిక్ నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్

## ప్రజా రిపబ్లిక్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**అనంతపురంజనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ ప్రజా రిపబ్లిక్ నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలోని ఎస్పీ చేతులు మీదుగా ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ కు ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రిక ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రతినిధి కోలుకొండ నాగేంద్ర ..... రిపబ్లిక్ పత్రికా విలేకరులు నరసింహులు,ఎగ్గిడి నాగేంద్ర తదితరులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. విష్ యు ద సేమ్ టు అంటూ కితాబ్ ఇచ్చారు.మిగతా 2లో...

---

## 18న మేడారం తరలివస్తున్న ప్రభుత్వం

**అభివృద్ధి పనులకు సిఎం చేతులమీదుగా ప్రారంభం**

**అదేరోజు కేబినేట్ భేటీ కూడా ఇక్కడే ఏర్పాటు**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క**

ములుగు,**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
మేడారంలో జరుగుతున్న సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. 2లో...



---

## సార్లంకపల్లె బాధితులకు సీఎం అండ..


**ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు, తక్షణ సాయం**

కాకినాడ సార్లంకపల్లె అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష

ఇళ్లు కోల్పోయిన 38 కుటుంబాలకు కొత్త ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశం

తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సహాయం

డాక్యుమెంట్ల జారీకి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు



2లో.

---

## ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**

అమరావతి,**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):** 15వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్‌ను కేంద్రం విడుదల చేసిందని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇవి ఆఖరి విడత నిధులని ఆయన తెలిపారు. గత 19 నెలల్లో ఆరోగ్య రంగానికి 48 శాతం నిధులు తమ శాఖ వెచ్చించిందని వివరించారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# సార్లంకపల్లె బాధితులకు సీఎం అండ..

**ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు, తక్షణ సాయం**



కాకినాడ **జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
కాకినాడ జిల్లా, సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలిచారు. ఈ ఘటనపై హెూంమంత్రి అనిత, ఇతర ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం సంక్రాంతి పండుగ వేళ జరిగిన ఈ ప్రమాదంలో 38 తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమవడం పెను విషాదమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇళ్లు కోల్పోయిన 38 కుటుంబాలకు తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, బాధితులకు శాశ్వత పరిష్కారంగా కొత్త ఇళ్లను మంజూరు చేయాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. కొత్త ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు వారికి అవసరమైన వసతి, ఆహారం అందించి అండగా నిలవాలని సూచించారు.
అగ్నిప్రమాదంలో కాలిపోయిన రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇతర ముఖ్యమైన పత్రాలను తిరిగి జారీ చేసేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. బాధితులకు అందుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.

# నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు...

(మొదటి పేజి తరువాయి)
గ్రామీణ క్రీడా పోటీలను సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు స్వయంగా వీక్షించారు
అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, పిల్లలతో ఫొటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. సొంతూరులో పండుగ జరుపుకొంటూనే.. అటు కుటుంబ సభ్యులు, ఇటు సామాన్య ప్రజలతో సమయాన్ని గడుపుతూ.. సీఎం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ హడావుడికి దూరంగా, గ్రామీణ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.నారావారిపల్లెకు చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కో స్కూల్‌కు చెందిన పిల్లలతో సీఎం చంద్రబాబు దంపతులు వేర్వేరుగా గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ క్రీడల్లో నారా, నందమూరి కుటుంబ చిన్నారులు పాల్గొనడం విశేషం. వీరిలో గెలుపొందిన వారికి ఇతర పిల్లలతో సమానంగా బహుమతులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించడం వంటి చర్యలు చంద్రబాబు ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచాయి. నారావారిపల్లెలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను భువనేశ్వరి, బ్రాహ్మణి పరిశీలించారు. సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ క్రీడా పోటీల్లో దేవాంశ్ పాల్గొన్నాడు. ఆయా పోటీలను సీఎం, కుటుంబసభ్యులు తిలకించారు. అనంతరం విజేతలకు చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. అంతకుముందు ప్రజల నుంచి వినతిపత్రాలను సీఎం స్వీకరించారు.

# భారత ఆవిష్కరణలకు నెట్‌ఫ్లిక్స్ చేయూత...

**కేంద్ర ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యం**
**కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపిన నెట్‌ఫ్లిక్స్**
**'నయే భారత్ కీ నయీ పెహచాన్' పేరుతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం**
**8 భారత స్టార్టప్‌ల విజయగాథలపై యానిమేటెడ్ చిత్రాలు**
**వివిధ యూనివర్సిటీల విద్యార్థులతో చిత్రాల రూపకల్పన**
**ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఈ కార్యక్రమం**




న్యూఢిల్లీ,**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ (౹ూూ) కార్యాలయం, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కలిసి ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌తో కీలక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. 'ఆత్మనిర్భర్ భారత్ణ స్ఫూర్తికి అనుగుణంగా 'ఇన్‌స్పైరింగ్ ఇన్నోవేటర్స్ – నయే భారత్ కీ నయీ పెహచాన్ణ పేరుతో ఒక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని మంగళవారం సంయుక్తంగా ప్రారంభించాయి. కథల ద్వారా నైపుణ్యాలను, స్టార్టప్‌లను ప్రోత్సహించి దేశంలో ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమం కింద, సామాజిక ప్రయోజనం లక్ష్యంగా పనిచేస్తున్న 8 భారతీయ స్టార్టప్‌లను పీఎస్ఏ కార్యాలయం ఎంపిక చేసింది. ఈ స్టార్టప్‌ల విజయగాథలను దేశంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, సత్యజిత్ రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ సహా 8 ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు యానిమేటెడ్ లఘుచిత్రాలుగా రూపొందించారు. నెట్‌ఫ్లిక్స్ ఫండ్ ఫర్ క్రియేటివ్ ఈక్విటీ సహకారంతో గ్రాఫిటీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టును అమలు చేసింది.ఈ చిత్రాలకు అవసరమైన వాయిస్‌ఓవర్‌లను, నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చీఖీణజ) భాగస్వామ్యంతో నెట్‌ఫ్లిక్స్ నిర్వహిస్తున్న 'వాయిస్‌బాక్స్ణ స్కిల్లింగ్ ప్రోగ్రాం అభ్యర్థులు అందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన 26 మంది విద్యార్థులలో 50 శాతం మహిళలు ఉండగా, పలువురు ద్వితీయ శ్రేణి నగరాల నుంచి రావడం గమనార్హం.ఈ సందర్భంగా పీఎస్ఏ ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్ మాట్లాడుతూ.. "సామాజిక ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు, యువతలో నైపుణ్యాలను పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది" అని వివరించారు. సృజనాత్మకతను సమాజ సేవకు ఎలా ఉపయోగించవచ్చో ఈ కార్యక్రమం తెలియజేస్తోందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, యువ సృజనకారుల కలయికతో భారత ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఇరాన్ ఆందోళనల్లో భారీగా మరణాలు

## వేలల్లో ఉంటుందన్న వార్తలతో ఆందోళన




న్యూఢిల్లీ,**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు ఆందోళన కలుగుతోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా.. ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది. దేశవ్యాప్తంగా 31 ప్రావిన్సుల్లో 600లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు కొనసాగినట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ పేర్కొంది. వందలాది మంది మృతి చెందగా, 10వేలకు పైగా నిరసనకారులను అక్కడి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపింది. అయితే, ఈ భయంకరమైన హింసాత్మక ఘటనలు ఇలాగే కొనసాగితే చాలా కష్టమని.. ఇరాన్ పౌరుల న్యాయమైన డిమాండ్లను తప్పక వినాల్సిందేనని ఐరాస మానవ హక్కుల హైకమిషన్ పేర్కొంది. మరణాలు వందల సంఖ్యలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని ఆ సంస్థ అధికార ప్రతినిధి జెరెమీ లారెన్స్ పేర్కొన్నారు. అంతేకాదు.. అరెస్టైన వారిలో అనేక మందికి మరణశిక్ష పడవచ్చనే ఆందోళన వ్యక్తం చేశారు.

# పవన్‌ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ

## పవన్ క్రమశిక్షణ, నిబద్ధత యువతకు ఆదర్శమని కొనియాడిన ప్రధాని

న్యూఢిల్లీ,**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. జపనీస్ యుద్ధ క్రీడ 'కెంజుట్సు'లో పవన్ కల్యాణ్ అధికారిక ప్రవేశం పొంది అరుదైన ఘనత సాధించడం పట్ల మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రత్యేక అభినందన సందేశాన్ని పంపారు. రాజకీయాలు, సినిమా రంగాల్లో అత్యంత బిజీగా ఉంటూనే, దశాబ్దాలుగా మార్షల్ ఆర్ట్స్‌లో పవన్ చూపిస్తున్న అంకితభావం, క్రమశిక్షణ ఎంతో స్ఫూర్తిదాయకమని మోదీ కొనియాడారు.
ప్రధాని మోదీ తన సందేశంలో, "జపనీస్ మార్షల్ ఆర్ట్స్ రంగంలో మీరు సాధించిన విజయాల గురించి తెలుసుకున్నాను. కెంజుట్సులో అధికారిక ప్రవేశం ద్వారా ఘనత సాధించినందుకు నా హృదయపూర్వక అభినందనలు. ప్రజా జీవితం, సినిమా కెరీర్‌లో బిజీగా ఉంటూనే క్రమశిక్షణతో మార్షల్ ఆర్ట్స్ అభ్యసించడం ప్రశంసనీయం. మీ దశాబ్దాల సాధన యువతరానికి గొప్ప సందేశాన్ని ఇస్తుంది. వృత్తిపరమైన బాధ్యతలు కొత్త విషయాలు నేర్చుకోవడానికి అడ్డంకి కాదని మీరు నిరూపించారు" అని పేర్కొన్నారు. యుద్ధ కళలకు శారీరక బలంతో పాటు మానసిక సమతుల్యత, సహనం, స్వీయ నియంత్రణ ఎంతో అవసరమని, ఇంతటి కఠినమైన సంప్రదాయాన్ని అనుసరించడం పవన్ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. 'ఫిట్ ఇండియా' వంటి కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ వంటి ప్రజా ప్రతినిధులు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.

**ప్రధాని అభినందనలు గొప్ప గౌరవం: పవన్ కల్యాణ్**
ప్రధాని నరేంద్ర మోదీ పంపిన అభినందన సందేశం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రధానికి కృతజ్ఞతాపూర్వక లేఖను పంపించారు.

# స్కిల్ డెవలప్మెంట్ కేసు క్లోజ్...!

(మొదటి పేజి తరువాయి)
ఆ తర్వాత ఆయన సుమారు 53 రోజుల పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. అనంతరం హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.
చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.3,300 కోట్ల ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని, తద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.300 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని గత ప్రభుత్వం ఆరోపించింది. ఈ ఆరోపణల నేపథ్యంలోనే సీఐడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది.తాజాగా కేసును మూసివేయడానికి ముందు తమ వాదనలు వినాలంటూ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కె. అజయ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్టు తోసిపుచ్చింది. సీఐడీ నివేదిక సంతృప్తికరంగా ఉందని భావించిన న్యాయస్థానం, కేసును పూర్తిగా మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ కేసులో చంద్రబాబు సహా మొత్తం 37 మంది నిందితులు పూర్తిగా అభియోగాల నుంచి విముక్తి పొందారు.

## సీఎం, మంత్రి, ఐఏఎస్ అధికారిణిపై పోస్టులు...

# సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు

(మొదటి పేజి తరువాయి)
బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఈ సిట్‌కు నేతృత్వం వహించనున్నారు.వివరాల్లోకి వెళితే, సీఎం రేవంత్ రెడ్డి ఫొటోను మార్ఫింగ్ చేసి 'తెలంగాణ పబ్లిక్ టీవీ' అనే వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసినందుకు కావలి వెంకటేశ్‌పై నారాయణపేట జిల్లాలో కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గుళ్ల నరసింహ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు.మరోవైపు, ఓ మంత్రికి, మహిళా ఐఏఎస్ అధికారిణికి సంబంధించి తప్పుడు వార్తలు ప్రసారం చేశారంటూ ఎన్టీవీ, టీ న్యూస్ చానళ్లతో పాటు పలు యూట్యూబ్ చానెళ్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఫిర్యాదు చేశారు. ఓ మహిళా ఐఏఎస్ అధికారిణికి, రాజకీయ నేతకు సంబంధం అంటగడుతూ, ఆమెకు 'కంఫర్ట్ పోస్టింగ్‌లు' ఇచ్చారని నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సివిల్ సర్వీసెస్ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నమని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కోల్పోయిన తర్వాత జీవితంపై ఆసక్తి లేదని, ఇలాంటి వ్యక్తిత్వ హననం చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఈ రెండు కీలక కేసుల దర్యాప్తును సిట్ వేగవంతం చేయనుంది.

# ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్

(మొదటి పేజి తరువాయి)
మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బ్జడెట్ వ్యయంపై మంత్రి సత్యకుమార్ సమీక్షించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. మిగిలిన నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో తక్షణమే చర్చించాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పూర్తి స్థాయిలో కేంద్ర సాయం సాధించాలని వారికి మంత్రి స్పష్టం చేశారు. ఈ కూటమి ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం పెరగడంపై కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ కృషిని ఈ సందర్భంగా కేంద్రం గుర్తించిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో పొందిన జాబితాలో ఆంధ్రప్రదేశ్ మూడో రాష్ట్రంగా ఉందన్నారు. దీనిపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హర్షం వ్యక్తం చేశారు.

# 18న మేడారం తరలివస్తున్న ప్రభుత్వం

(మొదటి పేజి తరువాయి)
సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంటే.. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వమే మేడారంనకు తరలి వస్తుందన్నారు. మేడారం వచ్చే భక్తులకు త్వరితగతిన అమ్మవార్ల దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు సీతక్క. కనీసం మూడు రోజుల పాటు సంప్రదాయ భక్తులు మేడారంలోనే బస చేస్తారని వివరించారు. అందుకు వారికి అవసరమైన వసతులను కల్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా, తాగునీరు, శానిటేషన్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారామె. అలాగే.. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు స్పష్టం చేశారు మంత్రి. సామాన్య భక్తులు ఆర్టీసీ బస్సుల్లో
తరలివస్తారని.. ఈ మార్గంలో నడిచే బస్సుల పర్యవేక్షణ ఉండాలని ఆర్టీసీ సంస్థ ఉన్నతాధికారులకు సూచించారు. సమ్మక్క సారలమ్మ మహా మేడారం జాతరను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే అన్ని చర్యలు పూర్తి చేశామని మంత్రి సీతక్క వివరించారు. మేడారం జాతర అధికారిక వెబ్‌సైట్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. అలాగే.. మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆమె వివరించారు.

# పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

(మొదటి పేజి తరువాయి)
ఈ అంశంపై కేంద్రం ప్రభుత్వం తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్‌లైన బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సంస్థలకు '10 నిమిషాల డెలివరీ' విధానం తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ.. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ సహా ఇతర క్విక్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమై డెలివరీ భాగస్వాముల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చర్చించారు. కేంద్రం ఆదేశాల మేరకు బ్లింకిట్ వంటి ఈ–కామర్స్ ఫ్లాట్ ఫామ్‌లు 10 నిమిషాల డెలివరీ క్లెయిమ్‌లను తొలగించినట్లు సమాచారం. ఇతర కంపెనీలు తమ బ్రాండ్ ప్రకటనలు, సోషల్ మీడియా ఎ÷–లాట్ ఫామ్‌ల నుంచి ఈ డెలివరీ ప్రకటన తొలగిస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. డెలివరీ ఏజెంట్లు ఇటీవల చేస్తున్న ఆందోళన దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం గిగ్ వర్కర్లకు ఊరట కలుగినట్టు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# మీడియాపై సిట్ వేశారు సరే...
# మీ నేతల స్కాంలపై ఎందుకు వేయలేదు?: కేటీఆర్

తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాలనాపరమైన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ప్రభుత్వం తరచూ కమిషన్‌లు, ప్రత్యేక దర్యాప్తు బృందాల (సిట్) పేరుతో 'అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు' ఆడుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఒక మంత్రికి సంబంధించిన వార్తను ఉటంకించినందుకు మీడియా సంస్థలపై సిట్ వేయడాన్ని తప్పుబట్టిన కేటీఆర్, సొంత పార్టీ నేతలు చేసిన తీవ్రమైన ఆరోపణలపై మాత్రం ఎందుకు విచారణ జరపడం లేదని సూటిగా ప్రశ్నించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగాయని చెబుతున్న పలు ఘటనలను కేటీఆర్ తన ప్రకటనలో ఏకరవు పెట్టారు. "ఒక మంత్రి పీఏ, రేవంత్ సహచరుడు కలిసి పారిశ్రామికవేత్త తలకు తుపాకి పెట్టి రూ.300 కోట్లు డిమాండ్ చేస్తే దానిపై సిట్ లేదు. ములుగు జిల్లాలో మంత్రి పీఏ ఇసుక దందాలో కోట్లు దండుకుంటే చర్యలు లేవు. రెవెన్యూ మంత్రి కుమారుడు వందల కోట్ల భూకబ్జాకు పాల్పడితే, కేసు పెట్టిన పోలీస్ అధికారి బదిలీ అయ్యారు కానీ, కబ్జాపై విచారణ లేదు" అని కేటీఆర్ ఆరోపించారు.
అంతేకాకుండా, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓ కాంట్రాక్టర్‌ను రూ.8 కోట్ల కోసం బెదిరించారని, కస్తూర్బా గాంధీ పాఠశాలల బంకర్ బెడ్స్ కొనుగోలులో రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని, లిక్కర్ హెూలోగ్రామ్ టెండర్ వివాదం, చీప్ లిక్కర్ కంపెనీలకు అక్రమ అనుమతులు వంటి అనేక స్కామ్‌లపై ప్రభుత్వం ఎందుకు సిట్ వేయలేదని ఆయన నిలదీశారు. యూనివర్సిటీ భూముల అమ్మకంలో భారీ మోసం జరిగిందని సుప్రీంకోర్టు కమిటీయే తేల్చినా విచారణ జరపకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు."అధికార పక్షానికి సన్నిహితంగా ఉండే ఓ టీవీ ఛానెల్ వేసిన వార్తను కేవలం ఉటంకించినందుకు అనేక ఛానెళ్లపై, డిజిటల్ మీడియాపై సిట్ ఏర్పాటు చేశారు. అసలు వార్త వేసిన వారిని వదిలేసి, ఈ కొత్త డ్రామా ఎవరిని కాపాడటానికి? ఎవరిని వేటాడటానికి?" అని కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రశ్నించే మీడియా గొంతుకలపై వేధింపులు ఆపకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# పోలీస్ అసోసియేషన్ నూతన డైరీ ఆవిష్కరణ

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అసోసియేషన్ కృషి అభినందనీయం : రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 13)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ నూతన డైరీని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డైరీని విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.
పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అధికారుల సంక్షేమం కోసం పోలీస్ అసోసియేషన్ నిరంతరం కృషి చేయడం అభినందనీయమని డీజీపీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లతో పాటు సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ వారధిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జనకల శ్రీనివాసులు పాల్గొని, అసోసియేషన్ చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలను డీజీపీకి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కుటుంబాల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.
ఇదే కార్యక్రమంలో రెండో పటాలం మాజీ అధ్యక్షులు, రాష్ట్ర అసోసియేషన్ కో–ఆప్షన్ మెంబర్ రెడ్డి మల్లికార్జున కూడా పాల్గొన్నారు. పోలీస్ విభాగంలో క్రమశిక్షణతో పాటు సిబ్బంది నైతిక స్థైర్యాన్ని పెంపొందించేలా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని చర్చించారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు నగరపాలక సంస్థ ప్రాధాన్యం

## రూ.82 లక్షల వ్యయంతో 21 రకాల రక్షణ సామగ్రి, పనిముట్ల పంపిణీ








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 13)**
కర్నూలు నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పారిశుద్ధ్య కార్మికుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు నగరపాలక సంస్థ అధిక ప్రాధాన్యం ఇస్తోందని కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం బి.క్యాంపు శానిటేషన్ స్టోర్ వద్ద రూ.82 లక్షల వ్యయంతో పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన 21 రకాల రక్షణ సామగ్రి, పనిముట్లను ఆయన పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ కఠిన పరిస్థితుల్లో సేవలందిస్తున్నారని, వారి భద్రత, ఆరోగ్య రక్షణ నగరపాలక సంస్థకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సరైన పనిముట్లు, రక్షణ సామగ్రి అందుబాటులో ఉంటే కార్మికుల పని సామర్థ్యం పెరుగుతుందని, వ్యాధుల నివారణతో పాటు నగర పరిశుభ్రత ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. రూ.82 లక్షలతో మొత్తం 21 రకాల పనిముట్లను కొనుగోలు చేసి కార్మికులకు అందజేశామని కమిషనర్ వెల్లడించారు. ఇందులో 49 పుష్ కార్ట్‌లు, ఎప్రాన్‌లు, మాస్కులు, చేతి గ్లౌజులు, రెయిన్ కోట్లు, చెత్త డబ్బాలు, టబ్‌లు, గడ్డ పారలు, చిన్న సైజు ఇనుప రేకులు, రేకు బొంగులు, పిక్ యాక్స్, కొడవళ్లు, సాలికలు, ట్రాక్టర్ కప్పేందుకు నెట్లు, పెద్ద సైజు పంజాలు, గొడ్డళ్లు, టాయిలెట్ బ్రష్‌లు, నాఫ్తలిన్ బంతులు తదితరాలు ఉన్నాయి. మొత్తం 39,809 పనిముట్లు పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడో ఒకచోట మొదలు పెట్టండి..

## అప్పుడే వాస్తవ ఇబ్బందులు తెలుస్తాయి

### ఇ--ఆఫీస్ అమలుపై డీఎంఈ డాక్టర్ రఘునందన్ సూచన

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 13)**
రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పేపర్‌లెస్ పాలనను వంద శాతం అమలు చేయాల్సిన అవసరం ఉందని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ తెలిపారు. అందుకు మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫైళ్ల నిర్వహణతో పాటు రోగులకు అందించే వైద్య సేవల ప్రతి ప్రక్రియను పూర్తిగా ఇ--ఆఫీస్ విధానం ద్వారా డిజిటలైజ్ చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.
మంగళవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలను సందర్శించిన అనంతరం, మెడికల్ కాలేజీ కౌన్సిల్ సమావేశ మందిరంలో వివిధ విభాగాల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విభాగంలో ఎక్కడో ఒకచోట



నుంచైనా ఇ--ఆఫీస్‌ను ప్రారంభించాల్సిందేనని, అలా చేస్తేనే వాస్తవంగా ఎదురయ్యే సమస్యలు, సవాళ్లు బయటపడతాయని అన్నారు.
ప్రతి రోగికి ప్రత్యేక ఐడీ కేటాయించి, వారికి అందించే వైద్య సేవలకు సంబంధించిన ప్రతి వివరాన్ని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా అధికారులు ఏ స్థాయిలోనైనా పర్యవేక్షణ, సమీక్ష చేయవచ్చని, అలాగే చేసిన ప్రతి పని ఉన్నతాధికారులకు స్పష్టంగా తెలుస్తుందని పేర్కొన్నారు.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ వైద్య సేవలు సాయంత్రం వరకు తప్పనిసరిగా అందించాలని సూచించారు. జిల్లాస్థాయి ఆసుపత్రుల్లో ప్రతిరోజూ రెండు నుంచి మూడు వేల మందికి వైద్య సేవలు అందుతున్న వాస్తవాన్ని డిజిటలైజేషన్ ద్వారా ఉన్నతాధికారులకు స్పష్టంగా తెలియజేయవచ్చని తెలిపారు. అంతేకాకుండా, రోగుల ఆరోగ్య సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచబడుతుందని, అవసరమైనప్పుడు ఐడీ నెంబర్ ద్వారా పూర్వ వైద్య చరిత్ర తెలుసుకొని మెరుగైన సేవలు అందించవచ్చని వివరించారు.
ఈ సమావేశంలో అడిషనల్ డీఎంఈలు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, రీజినల్ ఐ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ సత్యనారాయణ రెడ్డి, క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ విజయ్ ఆనందబాబు, డాక్టర్ సింధియా శుభప్రదతో పాటు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్ల నుంచి రైతులు సాగు చేసుకుంటున్న భూమిని తక్షణమే రీ సర్వే నిర్వహించి పాసుబుక్కులను తక్షణమే మంజూరు చేయాలి.

### ఏపీ రైతు సంఘం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్..

**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 13, ( రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజున,ఏపీ రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం రోజున =ఖా ఆఫీస్ లో ఏవో వేణుగోపాల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. జగన్నాధం అదేవిధంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునేప్ప మాట్లాడుతూ ఓర్వకల్ మండలంలోని బైరాపురం గ్రామంలో ఎన్నో ఏండ్ల నుంచి సుమారు 85 మంది రైతులకు సుమారు 150 ఎకరాలకు పట్టాలు మంజూరు చేయడం జరిగింది. అయితే ఆ పట్టాలు మంజూరు చేసిన భూమిని చాలామంది రైతులు సాగు చేసుకుంటూ వన్ బి,



అడంగల్ పాస్ బుక్, కూడా తీసుకోవడం జరిగింది. అయితే ఈ మధ్యకాలంలో ఓర్వకల్ ఇండస్ట్రియల్ రావడం భూమికి రెక్కలు రావడం జరిగింది. అయితే రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు ఈ పొలాన్ని రీ సర్వే చేయకుండా ఇది ఫారెస్ట్ ల్యాండ్ ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ రైతులకు అన్యాయం చేస్తున్నారు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ఎవరైతే రైతు సాగు చేసుకుంటున్నారో ఆ భూమిని రెవెన్యూ పరిధిలో ఉందా మరియు ఫారెస్ట్ పరిధిలో ఉందా అనేది రెండు డిపార్ట్మెంట్లు కలిసి రిసర్వే నిర్వహించి రైతుల సాగు చేసుకుని పండిస్తున్న పంటలకు రైతులకు ప్రభుత్వం ఇస్తున్న పథకాలు వర్తింపజేయాలని రైతుకులకు న్యాయం చేయాలని మంగళవారం ఏవో ని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది వారు అధికారుల వారు భూమి సాగు అనుభవ దారులందరికి రీ సర్వే చేపించి రైతులందరి వారసత్య పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఓర్వకల్ మండల కార్యదర్శి రమేష్ కల్లూరు మండల కార్యదర్శి బి రాముడు రైతులు రవి, తదితరులు పాల్గొన్నారు



# చిప్పగిరి లో స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ

**చిప్పగిరి, జనవరి, 13, (రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి నందు మంగళవారం స్వచ్ఛ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి గోవిందరాజులు ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ పురుషోత్తం పాల్గొన్నారు, గ్రామము నందు రోడ్డుకి ఇరువైపులా ఉన్న పేడ దిబ్బలను చెత్త దిబ్బలను అదేవిధంగా ప్లాస్టిక్ పేపర్స్ ను జెసిబి ద్వారా ట్రాక్టర్ ను ఉపయోగించి గ్రామం మొత్తం క్లీన్ చేయించారు, అనంతరం మా క్లాస్ మిత్రుల చేత సున్నము మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లారు, ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.







# రైతుల సమస్యలు తీర్చడమే పొలం పిలుస్తోంది







**చిప్పగిరి, జనవరి, 13,( రిపబ్లిక్ న్యూస్)** రైతుల సమస్యలు తీర్చడమే పొలం పిలుస్తుంది కార్యక్రమం అని ఎంఏఓ శ్రీరామ్ ప్రవీణ్ తెలిపారు, మంగళవారం కుందన గుర్తి గ్రామంలో పొలం పిలుపిస్తుంది కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏడిఏ చెంగల్ రాయుడు, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, సర్పంచ్, మండల కన్వీనర్ పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండ రామాంజనేయులు, పాల్గొన్నారు, ఎం ఏ ఓ మాట్లాడుతూ రైతులు ఈ క్రాప్ బుకింగ్ కచ్చితంగా చేయించుకోవాలని, ఏపీఏఐఎంఎస్ ఇన్స్టాల్ చేసుకుని రైతులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే ఇంచార్జ్ ప్రతాప్, జ్యోతి, గ్రామ రైతులు ,తదితరులు పాల్గొన్నారు

# కొండ జూటూరు మాజీ జెడ్పీటిసి సద్దల సూర్యనారాయణ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల సెక్రటరీగా నియామకం



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 13, ( రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం రోజున,నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొండ జూటూరు గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటిసి సద్దల సూర్యనారాయణ రెడ్డి కి వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల సెక్రటరీగా నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి చరవతో ఈ బాధ్యత దక్కింది. గ్రామీణ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఇలాంటి పదవులు ఇంకా ఎన్నో పొందాలని కొండ జూటూరు గ్రామస్తులు కోరుకుంటున్నారు

# ఓర్వకల్లు రిలయన్స్ - బేవరేజెస్ క్యాంప కోకా - కోల కంపెనీ ను సందర్శించిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజున,పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లె, తిప్పాయపల్లె మరియు శకునాల గ్రామాల పరిధిలో ఉన్న రిలయన్స్ – బేవరేజెస్ (క్యాంప) కోకా – కోల కంపెనీ ను సందర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.పొలాలు ఇచ్చిన రైతుల కుటుంబాలలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి. స్థానికులకు ఇండస్ట్రియల్ ప్రకారం 70% ఉపాధి అవకాశాలు కల్పించాలి..అలాగే కాల్వ రైతులకు ఇచ్చిన స్థలాలలో రోడ్డు వేస్తున్నారు.. వారికి ముందు నష్టపరిహారం చెల్లించాలి.. రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా సంప్రదించకుండా పనులు చేయకూడదని, రైతులను సంప్రదించి వారి అంగీకారంతోనే పనులు మొదలుపెట్టాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి అధికారులతో అన్నారు.
ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల మరియు గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలపై ప్రజా దర్బార్లో సమస్యలు వినతులు స్వీకరణ




**ఎమ్మిగనూరు, జనవరి, 13,(రిపబ్లిక్ న్యూస్):**ఎమ్మిగనూరు కుర్ణీ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు గోనెగండ్ల మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 150 అర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దాదాపు 3 గంటలపాటు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావినతులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ముఖ్యంగా కొత్త పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, ఇళ్లు, స్థలాలు/భూ సమస్యలు, నీటి కొళాయి కనెక్షన్లు, వీధి లైట్స్ , సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, గ్రావెల్ తదితర సమస్యలపై అర్జీలు అధికంగా వచ్చాయి.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కందులు కొనుగోలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, జనవరి, 13,(రిపబ్లిక్ న్యూస్):**ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డును గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి సందర్శించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఏపీ మార్కుఫెడ్) ఆధ్వర్యంలో, డీసీఎంఎస్ కర్నూలు నిర్వహించిన నాఫెడ్ రైతుల సేవ కేంద్రం ద్వారా కందులు కొనుగోలు ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయమైన మద్దతు ధర లభించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం అని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల నుంచే కొనుగోళ్లు జరిపి రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీలు, పంట బీమా, మద్దతు ధర కొనుగోళ్లు వంటి పథకాల ద్వారా రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గారు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు, డీసీఎంఎస్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టులపై వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు

### --పట్టణ కోశాధికారి విజయలక్ష్మి - ప్రాజెక్టులను నాశనం చేసింది వైఎస్ఆర్సిపి పార్టీ

**ఎమ్మిగనూరు, జనవరి, 13,(రిపబ్లిక్ న్యూస్)**

యెమ్మిగనూరు పట్టణ కమిటీ ఆదేశాల మేరకు విజయలక్ష్మి మాట్లాడుతూ వైసిపి నాయకులు ఇరిగేషన్ ప్రాజెక్టులపై తెలుగుదేశం పార్టీపై చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించారు. రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు ఎలాంటి ఉపయోగం లేదని గతంలో రాయలసీమ ప్రజలు రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును వ్యతిరేకించారని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు. వేలకోట్ల ప్రజాధనం వృధా తప్ప ఆ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు ఎలాంటి ప్రయోజనం చేకూరదని రాయలసీమ ప్రజలందరికీ తెలుసునని అయినా కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రయోజనం లేని ప్రాజెక్టులకు వేల కోట్లు ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఆ ప్రాజెక్టుకు అయిన ఖర్చులో కేవలం 600 కోట్లతో సిద్దేశ్వరం అలుగు నిర్మించి ఉంటే తెలంగాణ మరియు రాయలసీమ ప్రాంతాలు ఈరోజు సస్యశ్యామలమయ్యేవని జీవో నెంబర్ 69 కి ఎలాంటి సంబంధం లేకుండా రెండు రాష్ట్రాలు నీటిని వాడుకునే వాళ్ళమని తెలిపారు. తుంగభద్ర నుంచి రాయలసీమకు వచ్చే 130 టీఎంసీల నీళ్లు వృధా అయితాయని 3 వేల కోట్లతో గతంలో చంద్రబాబునాయుడు గారు గుండ్రేవుల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఆ ప్రాజెక్టు ప్రజా




ప్రయోజనాలకు ముందు వరసలో ఉన్న దాన్ని మీ వైసిపి ప్రభుత్వంలో ఎందుకు మీరు నిలుపదల చేశారు ఎందుకు నిర్మించలేకపోయారు అది మీ అసమర్థతకు నిదర్శనం కాదా అని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు కరువుతో విలవిలలాడుతున్న 130 గ్రామాలకు త్రాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు గారు 900 కోట్లతో వేదవతి ప్రాజెక్టుకి గ్రీన్ సిగ్నల్ ఇస్తే దాన్ని నిలుపుదల చేసింది మీరు కాదా అని మండిపడ్డారు. పోలవరం పై రేటెండరింగులు ఆర్డీఎస్ పై కేసులు ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అని రాయలసీమ ప్రాజెక్టులన్ని నిర్వీర్యం చేసిన మీరు కాదా రాయలసీమ ద్రోహులని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మా తెలుగుదేశం పార్టీని భగ్రాఫ్ చేయాలని మాట్లాడే మీరు వేల కోట్లు ప్రజాధనాన్ని వృధా చేసి రాష్ట్ర అభివృద్ధిని 30 సంవత్సరాలు వెనక్కి తీసుకుపోయిన మీ పార్టీని ఏం చేయాలని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమము తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ పార్టీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు అని ఆమె మండిపడ్డారు. మా ఎమ్మెల్యే జయనాగేశ్వరెడ్డి గారిని విమర్శించే స్థాయి మీకు లేదని ఇంకా వెయ్యి సంవత్సరాలైనా ఎమ్మిగనూరు అభివృద్ధి అంటే ఒక బీవీ కుటుంబమే అని మీరు అసత్యాలు చెప్తే చెరిగిపోయే చరిత్ర కాదని అది గుర్తించుకోవాలని విజయలక్ష్మి గారు హితవు పలికారు.

# అక్షర సూర్యుడు టీచర్ మాదన్న

### -- ఘనంగా మాదన్న సంస్మరణ సభ - తెలుగు సాహిత్య అభివృద్ధికి మాదన్న కృషి మరువనిది

**ఎమ్మిగనూరు, జనవరి, 13(,రిపబ్లిక్ న్యూస్):**

తెలుగు సాహిత్య అభివృద్ధికి టీచర్ మాదన్న కృషి మరువనిదని, తెలుగు సాహిత్య గగనంలో... మాదన్న అస్తమించని అక్షర సూర్యుడుగా వెలుగొందుతున్నారని, మాదన్న మరణం తెలుగు సాహితి లోకానికి తీరని లోటు అసాా×జజ రాష్ట్ర కార్యదర్శి డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, సాహిత్య వేత్త,అధ్యాపకులు పౌరో హితం మారుతి,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం,దళిత రచయితల సంఘం (ద.ర.సం.) గౌరవాధ్యక్షులు కదిరికోట ఆదెన్న లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కెవిపిఎస్ ఆఫీసు నందు దళిత రచయితల సంఘం (దరసం) ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు,ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్ అధ్యక్షతన మాదన్న గారి సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ సంస్మరణ సభకు వివిధ సంఘాల ప్రతినిధులు, తెలుగు సాహిత్య ప్రియులు, రచయితలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని మాదన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంస్మరణ సభలో వక్తలు





మాట్లాడుతూ... గోనెగండ్ల మండలం,గంజహళ్ళి గ్రామానికి చెందిన పసెద్దుల మాదన్న 30 ఏళ్ళు సుదీర్ఘంగా విద్యాశాఖలో ఉపాధ్యాయుడిగా సేవలందించారని, తెలుగు సాహిత్యం, తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం సంఘర్షణతో పరితపించారని , ఆయన కవిత్వాలు,నవలలు, కథలు, పుస్తకాల రచనలు సమాజాన్ని మేలు కొల్పే విధంగా ఉన్నాయన్నారు.

నా "పంతం" మార్చుకోను, నేను "అంతం" అయినా అక్షర రూపంలో... దళిత చైతన్యానికి "రవళి" నై వస్తా... మూగబోయింది నా స్వరమే కానీ..., మట్టికి మన్నయింది నా శరీరమే కానీ, సాహితీ ప్రపంచంలో... నేనెప్పటికీ ఆశ నై,భాష నై, ఘోష నై వినిపిస్తూనే ఉంటా నంటుంది మాదన్న గారి ఆత్మ అని వక్తలు కవిత్వం రూపంలో... అక్షర నివాళులర్పించారు. మాదన్న గారికి రాజ్యాంగ పీఠిక పై అమితమైన గౌరవం కలిగి ఉన్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మాదన్న గారి ఆశయాలను కొనసాగించాలని వక్తలు సాహితీ ప్రియులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో... ఎస్ టీ యు రాష్ట్ర నాయకులు దేవ ప్రసన్న రాజు,బి టి ఏ జిల్లా అధ్యక్షులు జి. భాస్కర్,టీచర్ అంపయ్య, జనార్ధన్,ఏ పి ఓ సోగనూరు రామన్న, అడ్వకేట్ సుందర రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహా దేవ్ మాదిగ,జై భీమ్ ఏం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సుమాల మత్తు, పూలే అంబేద్కర్ ఐడియాలజీ కన్వీనర్ ఏసీ దేవదానం, ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రంగస్వామి,కేవీపీఎస్ నాయకులు అంతోనీ, తిమ్మన్న, మాల రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో మహిళా సృజనాత్మకతకు ఘన గౌరవం

### బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

#### 137 మంది మహిళల ఉత్సాహభరిత పాల్గొనడం -- లక్షల రూపాయల బహుమతుల ప్రదానం చేసిన శ్రీ బుట్టా శివ నీలకంఠ

**ఎమ్మిగనూరు, జనవరి, 13,(రిపబ్లిక్ న్యూస్):**

బిసంక్రాంతి పండుగ శుభసందర్భాన్ని పురస్కరించుకుని, ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లో గల బుట్టా ఫౌండేషన్ కార్యాలయం ఎదుట బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ నాయకత్వంలో ప్రజా భాగస్వామ్యంతో ఘన విజయాన్ని సాధించింది.కార్యక్రమ ప్రారంభానికి ముందు పోటీ ప్రాంగణాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజల సమక్షంలో రిబ్బన్ కటింగ్ చేసి శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభం నుంచే మహిళల ఉత్సాహం, సందడి, కళాత్మక నైపుణ్యం ప్రాంగణం అంతటా కనిపించింది.ఈ ముగ్గుల పోటీలలో ఎమ్మిగనూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి దాదాపు 137 మంది మహిళలు పాల్గొని సంప్రదాయ విలువలను ప్రతిబింబించేలా, సృజనాత్మకతను ప్రదర్శించేలా విభిన్న రంగులు, డిజైన్లతో అద్భుతమైన ముగ్గులు వేశారు. సంప్రదాయతతో పాటు ఆధునికతను మేళవించిన ఈ ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.పోటీల అనంతరం నిర్వహించిన న్యాయనిర్ణయ ప్రక్రియలో కళాత్మకత, సృజనాత్మకత, సంప్రదాయ పరిరక్షణ, రంగుల సమన్వయం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని విజేతలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మొదటి బహుమతి రూ.20,000/- (సీరియల్ నెంబర్ -- 66)ను సుష్మ గెలుచుకున్నారు.బి రెండవ బహుమతి రూ.15,000/- (సీరియల్ నెంబర్ -- 120)ను కృష్ణవేణి గెలుచుకున్నారు.బి మూడవ బహుమతి రూ.10,000/- (సీరియల్ నెంబర్ -- 119)ను అనురాధ గెలుచుకున్నారు.బి నాలుగవ బహుమతి రూ.2,500/- (సీరియల్ నెంబర్ -- 121)ను కీర్తి గెలుచుకున్నారు.విజేతలకు బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ స్వయంగా నగదు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. అంతేకాకుండా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులను కూడా పార్టీ నాయకులు, కార్యకర్తల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా "శ్రీ బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ "సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల జీవనాడులు. ముఖ్యంగా మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలు సమాజానికి అత్యంత అవసరం. ముగ్గులు కేవలం కళ మాత్రమే కాదు, శుభం--శాంతి--సమృద్ధికి ప్రతీకలు. ప్రతి ఇంటి ముందు వేయబడే ముగ్గులు సానుకూలతను ప్రసరింపజేస్తాయి. ఇలాంటి కళలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరుగుతుంది.భవిష్యత్తులో కూడా





బుట్టా ఫౌండేషన్ ద్వారా మహిళల సంక్షేమం, యువత అభివృద్ధి, విద్యా మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు నిరంతరం అండగా నిలుస్తాం. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలే" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి శాలువా కప్పి గజమాలతో సత్కరించడం జరిగింది. మరియు ఎమ్మిగనూరు పట్టణంలోని 8వ వార్డు నాయకులు బండారి యల్లప్ప, బండారి రవికుమార్ , కదిరికోట ప్రేమ్ సాగర్ , బండారి చక్రవర్తి శాలువా కప్పి, బుట్ట శివ నీలకంఠ ఫోటోను బహుకరించి పూలమాలలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరులో సంక్రాంతి సంబరాలకు మరింత శోభను చేకూర్చిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## క్షత్రియ ప్రీమియర్ లీగ్ 2026 విజేతలుగా యర్రప్పల్లి గ్లాడియేటర్స్




**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 13 రిపబ్లిక్ న్యూస్**



మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ బి రాజులూరి సమీపంలో గల ఏ కొత్తకోట క్రాస్ వద్ద ఉన్న నారాయణ రాజు మెమోరియల్ క్రికెట్ గ్రౌండ్ నందు మూడు రోజులుగా కేపీఎల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఇందులో క్షత్రియ ప్రీమియర్ లీగ్ 2026 విజేతలుగా యర్రప్పల్లి గ్లాడియేటర్స్ గెలపొందారు. రెండవ స్థానంలో ఎం.కే.వై.టి చీతాస్, మూడో స్థానంలో టానఇండ్లుతండార్స్ గెలుపొందారు. అలాగే క్షత్రియ త్రో బాల్ లీగ్ విజేతలను బెంగళూరు చాలెంజర్స్ విజయాన్ని సాధించారు. గెలుపొందినా జట్లు విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం యర్రప్పల్లి గ్రామస్తులు విజయ చిహ్నమును ర్యాలీగా తీసుకొని నారాయణ రాజు మెమోరియల్ గ్రౌండ్ నుంచి యర్రప్పల్లి వరకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కేపీఎల్ ట్రస్ట్ సభ్యులు ఎర్రబల్లి శ్రీనివాసరాజు, ఎన్.పురుషోత్తమ రాజు, మాదిరాజు లక్ష్మీపతి రాజు, ఎస్ పురుషోత్తం రాజు, భక్తవత్సల రాజు, క్షత్రియ సంఘ ప్రముఖులు,నిర్వహణ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబటి సుబ్బారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు




**కర్నూల్ ప్రతినిధి, జనవరి 13, ( రిపబ్లిక్ న్యూస్)** ఈనెల 14న పుట్టినరోజు సందర్భంగా అంబటి సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన సేవ కార్యక్రమాలు ఎన్నో చేశారు దేవాలయాలకు అనాధ ఆశ్రమాలకు ఆయన చాలామందికి సేవలు చేస్తాడు ఆయనకు దేవుళ్ళ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనసు పూర్తిగా అంబటి సుబ్బారెడ్డి కి దేవుళ్ళ దీవెనలు ప్రజల దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్న కర్నూలు...ఈ మధు గౌడ్ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది..

## తెలుగుదేశం పార్టీ పేరు కానీ ఎమ్మెల్యే పేరు చెప్పుకొని

# అక్రమాలకు పాల్పడితే కటిన చర్యలు తప్పవు

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుత్తి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ పేరు చెప్పుకొని, అలాగే గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేరు ఉపయోగించుకొని కొద్దిమంది వ్యక్తులు భూకబ్జాలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విలేకరుల సమావేశం నిర్వహించి తన స్పష్టమైన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"భూకబ్జాలు, అక్రమ కార్యకలాపాలకు నేను ఎప్పుడూ కూడా అనుమతి ఇవ్వను. నా పేరు గానీ, పార్టీ పేరు గానీ ఉపయోగించుకొని ఎవరు ఇలాంటి పనులకు పాల్పడితే, అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నాను.



అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించను" అని స్పష్టం చేశారు.
అలాగే, "మంచి చేయాలన్నదే నా ఏకైక ఉద్దేశం. గుంతకల్ నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయడం, అభివృద్ధిని తీసుకురావడమే నా లక్ష్యం. గుత్తి మరియు గుంతకల్లు ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పనులపైనే నా దృష్టి ఉంటుంది. అలాంటిది, నా పేరు చెప్పుకొని కొందరు భూకబ్జాలు చేయడం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం వల్ల గుమ్మనూరు కుటుంబానికి చెడ్డ పేరు వస్తుండటంపై నేను తీవ్రంగా బాధపడుతున్నాను" అని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు, నిజాలను వెల్లడించేందుకే విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఎక్కడైనా భూకబ్జాలు లేదా అక్రమాలు జరిగినట్లు స్పష్టమైన సమాచారం ఉంటే, ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకునేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.
అంతేకాక, తన నియోజకవర్గంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గుంతకల్ నియోజకవర్గం గుత్తి పామిడి ప్రజలకు టిడిపి నాయకులకు కార్యకర్తలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దళితుల భూములకు రక్షణ కల్పించండి : సాకే హరి



**అనంతపురం క్రైమ్, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్)**కణేకల్ మండల వ్యాప్తంగా దళితుల భూములను ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. మంగళవారం కనేకల్ మండల తహసిల్దార్ సాకే బ్రహ్మయ్యకు దళితుల భూములను కబ్జా,దౌర్జన్యాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భూ బాధితులతో కలిసి సాకే హరి వినతి పత్రం అందజేశారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో దళితులకు చెందిన ఇల్లు స్థలాలు వ్యవసాయ భూములు చివరికి స్మశానవాటికల సైతం అక్రమణాలకు గురవుతున్న పట్టించుకునే వారే కరవయ్యారన్నారు. బెనేకల్, మాల్యం గ్రామాల్లో దళితులకు చెందిన భూములు ఇల్లు స్థలాలు ఇప్పటికే కబ్జాదారులు ఆక్రమించుకొని దళితులనే బెదిరించడం అన్యాయమన్నారు. అలాగే నేటికీ కుల వివక్షతకు గురి చేస్తున్నారని ఆటు వంటి గ్రామాలను గుర్తించి కుల వివక్షతను పాటిస్తే కఠిన శిక్షలు తప్పవని సామాజిక సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి వసంత కుమార్. జేఏసీ నాయకులు బెనేకల్ గోవిందు. అనిల్,రాజు,దయానంద్, పకీరప్ప,రామన్న,రామకృష్ణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

**పల్లెటూరి వాతావరణన్ని తలపించిన వేడుకలు**
**ఆకట్టుకున్న ఎడ్ల బండి. రంగవల్లులు**
**అందరూ పండుగలను ఐక్యతతో జరుపుకోవాలి**
**సిబ్బందిలో ఉత్సాహం నింపేందుకే ఇలాంటి వేడుకలు**
**వారి మధ్య వేడుకలు జరుపుకోవడం సంతోషకరం**
**జిల్లా ప్రజలకు , పోలీస్ కుటుంబాలకు, మీడియా ప్రతినిధులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్**



**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో మంగళవారం ఉదయం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ , వారి సతీమణి ధరణి గారితో ,అడిషనల్ ఎస్పీ అంకిత సురాని ఐపీఎస్ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై, భోగి మంటలు వెలిగించి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. నిత్యం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బందికి సంక్రాంతి సంబరాలు ఒక్కసారిగా పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా ప్రత్యేక ఉత్సాహాన్ని నింపాయి. సాంప్రదాయ దుస్తులలో పాల్గొన్న జిల్లా ఎస్పీ, సాంప్రదాయబద్ధంగా గంగిరెద్దులకు పూజల నిర్వహించారు. అనంతరం భోగి మంటలు చిల్లకట్టే, గోలీలాట , ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమంలో పాల్గొన్నారు.

**సహచరులతో కలిసి పంచుకోవడమే సంక్రాంతి**
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి అనేది అందరికీ చెందిన పండుగ అని, సాంప్రదాయ బద్ధంగా ఈ పండుగను పోలీస్ కుటుంబాల మధ్య చేసుకోవడం ఎంతో సంతోషం అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సహచరులతో కలిసి పంచుకోవడమే సంక్రాంతి ప్రత్యేకత అన్నారు. సాంప్రదాయ పండుగలను కులాలు, మతాలకు అతీతంగా ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి వేడుకలు పోలీసులపై ఉండే విధి ఒత్తిడిని తగ్గించి, మానసిక ఉల్లాసం, నూతనోత్సాహాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని ఎస్పీ సూచించారు.

**ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు**
సంక్రాంతి పండుగ వేడుక సందర్భంగా కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన రంగువల్లి ముగ్గుల పోటీలు అందర్నీ ఎంతో ఆకట్టుకున్నాయి. వేడుకల్లో భాగంగా మహిళాలు పోలీసు కుటుంబ సభ్యులు వేసిన రంగవల్లులు (ముగ్గులు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముగ్గుల పోటీలను జిల్లా ఎస్పీతో పాటు వారి సతీమణి ధరణి, అడిషనల్ ఎస్పీ అంకిత సురాని ఐపీఎస్ ప్రారంభించారు. కమిటీ సభ్యులు ముగ్గులు పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. లెమన్ స్పూన్, డ్రాయింగ్ పోటీలు, గోళీలు, బొంగరాలు, చిల్లకట్టే వంటి సాంప్రదాయ ఆటలు నిర్వహించగా, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్పీ స్వయంగా పిల్లలతో కలిసి గాలిపటాలు , ఎగురవేసి , బొంగరాలు ఆటలలో అందరిలో ఆనందాన్ని నింపారు. కార్యక్రమం ముగింపులో వివిధ పోటీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి, వారి పిల్లలకు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి దంపతులు, అడిషనల్ ఎస్పీ అంకిత సురాని ఐపీఎస్ బహుమతులు అందజేశారు. పోలీస్ కుటుంబాలలో నూతనోత్సాహం నింపిన ఈ సంక్రాంతి సంబరాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారి దంపతులతో పాటు, అడిషనల్ ఎస్పీ అంకిత సురాని ఐపీఎస్ , ఐదు సబ్ డివిజన్లోని డీఎస్పీలు, సిఐలు ఎస్సైలు డిపిఓ, ఏఆర్ పోలీస్ సిబ్బంది పోలీస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# ప్రజా సేవే పరమావధిగా విధుల్లో రాణింపు

**విద్యుత్ శాఖలో ఉన్నత స్థానం లభించింది - ప్రజలకు మరింత సేవలు అందించండి**
**ఆత్మీయ అభినందన సభలో పల్లె రఘునాథ్ రెడ్డి**



**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజా సేవయే పరమావధిగా ప్రభుత్వ విధుల్లో రాణిస్తే తగిన గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా విద్యుత్ సూపరిండెంట్ గా పనిచేస్తూ ప్రస్తుతం చీఫ్ జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా పుట్టపర్తి సాయి అరామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. చిన్ననాటి నుంచి ఎంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా ప్రజలతో ఎంతో ఆప్యాయత కలిగిన వ్యక్తిగా సంపత్ కుమార్ ఉన్నతస్థానంలో ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో రైతులకు సేవలు అందించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సంస్థ ద్వారా రైతులకు వందలాది ట్రాన్స్ఫార్మర్లు ,వ్యవసాయ కనెక్షన్లు సర్వీసుల మెటీరియల్ అందించారని పేర్కొన్నారు. అదే విధంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తిలో రూ.5కోట్లతో విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి బాబా 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారన్నారు. సంపత్ కుమార్ ఇంత స్థాయికి రావడానికి ఆయన సతీమణి సహకారమే కారణం అన్నారు. క్షేత్ర స్థాయి అధికారి నుంచి డీఈ గా ,ఎస్ ఈ గా పనిచేస్తూ ప్రస్తుతం చీఫ్ జనరల్ మేనేజర్ గా సంపత్ కుమార్ ఉన్నతస్థాయికి ఎదగడం ఎంతో అభినందనీయం అన్నారు . సంపత్ ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి , రైతులకు ప్రజా సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,ఆర్డీఓ సువర్ణ, సత్యసాయి ,అనంత ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ మోసెస్ ,శేషాద్రి , ఈ ఈ శివరాముడు, డీ ఈ లు , ఏఈఈ లు కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు సామకోటి ఆదినారాయణ, ఓడి చెరువు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర,శ్రీనివాస్ నాయక్ ,గంగాధర్,యశోద రాయుడు, గంగాధర్ నాయుడు , సురేష్ చౌదరి, రామాంజనేయులుతదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ,మండల ముఖ్య నాయకుల సమావేశం




**గుత్తి జనవరి 13( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో గుత్తి సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ,మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి రాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి,సిపిఐ జిల్లా నాయకులు రమేష్,సిపిఐ మండల కార్యదర్శి రామదాస్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి పి పిపి(పబ్లిక్,ప్రవేట్,పార్ట్నర్ ) పేరు తో పెట్టుబడు వ్యక్తుల పెత్తనం పె రడానికి పూనుకున్నది అందుకు నిరసనగా ఈనెల 14వ తారీఖు న అనగా రేపు భోగిమంటల్లో జీ వో నెంబర్ 590,847 లను దగ్ధం చేయాలని జిల్లా పార్టీ పిలుపు ఈ వ్వడం జరిగింది. అదేవిధంగా ఈ నెల18వ తారీఖున ఖమ్మంలో జరుగు శతాబ్ది ఉత్సవాలను విజ యవంతం చేయాలని అందులో భాగంగా గుంతకల్ నియోజకవ ర్గం నుండి 200మంది,అనంత పురం జిల్లా నుండి 2000 మంది తో సిపిఐ పార్టీ ఏర్పాటు చేసిన ప్ర త్యేక రైలు లలో బయలుదేరడం జరుగుతుంది. ఈ నెల18వ తారీ ఖున ఖమ్మంలో 2 గంటలకు లక్ష లాది మందితో ర్యాలీ అనంతరం 3 గంటలకు బహిరంగ సభ నిర్వ హించుకోవడం జరగబోతుంది. ఈ కార్యక్రమానికి జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా,జాతీయ కార్యదర్శి రామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్,జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొనబోతు న్నారు. ఈ కార్యక్రమంలో కామ్రే డ్స్ అందరు కూడా పాల్గొనాలని నాయకులు ప్రసంగించడం జరి గింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ప ట్టణ సహాయ కార్యదర్శిలు మహమద,నజీర్,మండల సహా కార్య దర్శిలు వెంకట్ రాముడు,నరసిం హస్వామి,నాయకులు భాష,డానియల్,రామకృష్ణ,వెంకటేశు,లాలెప్ప మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## మహిమాన్విత ఆంజనేయుడికి

# ప్రత్యేక పూజలు



**అనంతపురం ఆధ్యాత్మికం, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం నగరంలో చెరువు కట్టపై వెలసిన శ్రీశ్రీ మహిమాన్విత ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం దేవుడికి పాలు తేనెలతో అభిషేకం చేయడం చేశారు. అనంతరం స్వామివారికి పూలంకరణ, ఆకు పూజ అలంకరణ చేయడంతో ప్రత్యేక శోభాయానంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ స్వామి వారిని దర్శించుకోవడం వల్ల సంతానం లేని వారి సంతాన ప్రాప్తిరస్తు జరుగుతుందని, ఆలస్య వివాహాలకు శీఘ్రు ఫలితం లభిస్తుందని ఆలయ ప్రధాన అర్చకులు కరణం మురళీకృష్ణ స్వామి తెలిపారు.
అందులో భాగంగా భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై వెలుస్తున్నాడన్నారు. ఉదయం నుండి భక్తులు స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

# ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై కఠిన చర్యలు

### ఉప రవాణా కమిషనర్




**అనంతపురం ప్రతినిధి, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**
సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని ఉప రవాణా కమిషనర్ ఎం వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజులుగా ఆర్ టి జి ఎస్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చార్జీల పర్యవేక్షణ బృందాల ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్ఠంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24ఐ7 హెల్ప్‌లైన్ నెంబర్ -- 92816 07001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు.
ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన 2 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.20 వేలు జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధనలు ఉల్లంఘించిన 14 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.1,96,000 జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలు, పర్యవేక్షణ ప్రక్రియ ఈ నెల 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఉప రవాణా కమిషనర్ ఈ ప్రకటనలో తెలిపారు.

## ఊరి బాగు కోసం వస్తున్న యువ నాయకుడు నాదులాపురం రమేష్

**అందోల్ జనవరి 13(రిపబ్లిక్ న్యూస్)**అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డ్ కౌన్సిలర్ భరిలో ఊరు బాగుకోసం తన భవిష్యత్తు ప్రజలకు అంకితం చేస్తానని ఒక శ్రీమంతుడిలా వస్తున్నానని ఆయన అన్నారు.
నా ఊరే నాకు బలం ప్రజలే నాకు బలగమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల పైన ఉన్న నమ్మకమే నన్ను నా ఊరు గ్రామం బాగుండాలని ఉద్దేశంతో మీ ముందుకు వచ్చి మన వాడు అభివృద్ధికై మీ ముందుంటానని తుడుం అశోక్ అన్నారు. ఈసారి మున్సిపల్ ఎలక్షన్లో ఐదో వార్డ్ కౌన్సిలర్ బరిలో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే మంచి చెడు కష్టసుఖాలలో ముందుండి ప్రజాసేవకై నా జీవితాన్నే అంకితం చేస్తానని ఆయన అన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా స్పందిస్తూ ఎన్నికల కోసమే కాదు నా ప్రజల కోసమే వస్తున్నా అని , అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని ఒక శ్రీమంతుడు లా వస్తున్న ఆశీర్వదించండి అని తుడుం అశోక్ అన్నారు.



## రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ



**మల్లాపూర్ జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్)**మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో ఈ రోజు ఫార్మర్ కార్డ్ కొరకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అలాగే కొత్తగా వచ్చిన ఫార్మర్ కార్డులను సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు గుర్తింపు కార్డు కొరకు వ్యవసాయ భూమి ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని తద్వారా పీఎం కిసాన్ సహా అనేక ప్రభుత్వ పథకాల లబ్ది పొందగలుగుతారని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తీట్ల లహరి, రాజేష్, ఉప సర్పంచ్ గనవేని నందిని మల్లేష్, గ్రామ కార్యదర్శి వినీత, రైతులు సురుకంటి తిరుపతి రెడ్డి, నిమ్మల భూమారెడ్డి, మహ్మద్ నజీర్, మూడంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన సామ్రాట్ గోవర్ధన్ సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్





**అందోల్ ప్రతినిధి జనవరి 13( రిపబ్లిక్ న్యూస్)** కొండాపూర్ మండలం సంగారెడ్డి జిల్లా గొల్లపల్లి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ప్రజాసేవకే అంకితం ఎన్ని ఇబ్బందులు అయినా ప్రజల కోసమే పనిచేస్తాను గ్రామంలో చాలా అభివృద్ధి పనులు చేయవలసి ఉంది అభివృద్ధి పనులకు ప్రభుత్వం సహకరించాలని గడిల శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలంతా కోరుకుంటున్నారు ఉప సర్పంచ్ ప్రియాంక నర్సింలు అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మన్నే ఎల్లయ్య వడ్డేపల్లి ప్రమీల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం టార్చ్ ర్యాలీ ని ప్రారంభించిన రాయికల్ తాసిల్దార్ నాగార్జున



**రాయికల్ పట్టణం జనవరి 13( రిపబ్లిక్ న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న సీఎం కప్ లో భాగంగా టార్చ్ ర్యాలీ నీ జగిత్యాల జిల్లా రవికుమార్ అధ్యక్షులు విశ్వప్రసాద్ రాయికల్ మండలం తాసిల్దార్ నాగార్జున గారు,ఎంపీడీఓ చిరంజీవిగారు, ఎస్సై సుధీర్ రావు ,ఎంపీవో సుష్మ పద్మయ్య మండల విద్యాధికారి రాఘవులు గారి సమక్షంలో మండల అర్బన్ ఇంచార్జ్ పీడీ పుర్రె రమేశ్ , పారిపెల్లి గంగాధర్ గారికి అందజేశారు ఈ ర్యాలీలో మండల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ , రాజేశ్ విద్యార్థులు,ప్రజాప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు,యూత్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ కు జనసేన రడీ

### కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఆర్కే సాగర్ నాయుడు

**రాయికల్ పట్టణం జనవరి 13( రిపబ్లిక్ న్యూస్)**

కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ఆర్కే సాగర్ కరీంనగర్లో హొటల్ తారక్ జరగబోయే మున్సిపల్ ఎన్నికల కార్యచరణ దీశ నిర్దేశం గురించి కార్యకర్తలతో మాట్లాడుతూ తెలంగాణలో రానున్న మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుంది అని అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా తెలంగాణ జనసేన పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి జనసేన పార్టీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఆర్కే సాగర్ నాయుడు జగిత్యాల ఇన్చార్జి బెక్కం జనార్ధన్ అధ్యక్షతన జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పోటీ



సాధ్యసాధ్యాయులు పార్టీ బలోపేతం పై చర్చించారు. ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే విధంగా పార్టీ విధివిధానాలు సిద్ధాంతాలు తీసుకెళ్లి కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో



జగిత్యాల జనసేన పార్టీ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ మరియు ఉమ్మడి కరీంనగర్ నాయకులు జగిత్యాల నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అభివృద్ధికి మద్దతు సరే... అంతర్గత విషయంలో జోక్యం ఎందుకు...!

**.... ఎన్నికల్లో జెండా మోసిన కార్యకర్తకే పార్టీ టికెట్**

**... రాయికల్ మున్సిపాలిటీలో జోన్లు ఎత్తివేస్తాం**

**... 10 ఏళ్లు అధికారం లేకున్నా ప్రజలకు అండగా ఉన్నాం**

**... ప్రజలు మన పక్షాన.. అవకాశవాదుల పక్షాన కాదు**

**.. 5కోట్ల నిధులతో ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు**

**....మాజీమంత్రి జీవన్ రెడ్డి**

**రాయికల్ పట్టణం జనవరి 13( రిపబ్లిక్ న్యూస్)**

అసెంబ్లీ,పార్లమెంట్,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలకు పార్టీ టికెట్లు వస్తాయని అభివృద్ధికి మద్దతు అంటూ కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయంలో జోక్యం ఎందుకని మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే నూతన ఇంటి నిర్మాణాలకు అడ్డంకుగా ఉన్న జోన్ విధానాన్ని పున పరిశీలించి జోన్ వ్యవస్థను రద్దుచేసి,తై బజార్ ఎత్తివేస్తామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న



రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేసిన 60 డబుల్ బెడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారని,రేషన్ కార్డు లేక తొమ్మిదేళ్లు ప్రజలు ఇబ్బందులు పడ్డారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతోనే అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులకు 5కోట్ల నిధులు మంజూరు చేపట్టగా పనులు జరుగుతున్నాయని ప్రతి ఇంటికి నల్ల పెట్టి నీళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.ప్రజలు మన పక్షాన ఉన్నారని అవకాశవాదుల పక్షాన లేరని వివరించారు. అధికారం కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు ఫలితాలు అనుభవించే సమయంలో ఇత్తేసి పొత్తు కూడుతాం ఏంటని ఎద్దేవా చేశారు. బోర్నపల్లి బ్రిడ్జి మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు సూచించగా 70 కోట్ల నిధులు బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేశారని అంతమాత్రాన నేను పార్టీ మారలేదన్నారు.ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు అధికారం పౌర హక్కుగా భావించి కొట్లాడాలన్నారు.మంత్రి అడ్లూరి చొరవతో బోర్నపల్లి,జగన్నాథ్ పూర్ బ్రిడ్జి నిర్మాణానికి 18 కోట్లు నిధులు మంజూరు చేపించానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నాయకులు ఎద్దండి భూమారెడ్డి,కొయ్యేడి మహిపాల్, దాసరి గంగాధర్,దివాకర్,కడకుంట్ల నరేష్,రాకేష్, షాకీర్, షంషేర్, మున్ను,శ్రీకాంత్,బత్తిని భూమయ్య, కొత్తపెల్లి గోపాల్, రాజారెడ్డి,నాగరాజు,అశోక్,ఆనందం,భూమయ్య, రాజీవ్, గంగారెడ్డి, రాజేష్,శివ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్....

### -రాయికల్ ఎస్సై సుధీర్ రావు

**రాయికల్ పట్టణం జనవరి 13( రిపబ్లిక్ న్యూస్)**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడాపోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎస్సై సుధీర్ తెలిపారుమంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడాపోటీల టార్చ్ ర్యాలీ ని రాయికల్ ఎస్సై సుధీర్రావు జెండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను చుడుతూ వారం రోజులపాటు కొనసాగుతుందన్నారుయువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రీడాపోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి అన్ని మండల కేంద్రాలలో టార్చ్ర్యాలీ కొనసాగుతుందని



వివరించారుఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున, మండల పంచాయతీ అధికారి సుష్మ,జగిత్యాల జిల్లా డి వై ఎస్ ఓ రవికుమార్, పేట అధ్యక్షులు విశ్వప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పుర్రె రమేశ్,పారిపెల్లి గంగాధర్, బందెల శ్రీనివాస్,రాజేశ్,బత్తిని భూమయ్య,కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, కుర్మ మల్లారెడ్డి, ఎలిగేటి అనిల్,ఆమెత్య కబడ్డీ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, గాజంగి రాజేశం, రాపర్తి నరసయ్య,కుంబాల శ్రీనివాస్, నాయకులు





మహిపాల్,దివాకర్,భూమా గౌడ్, మున్ను,రవి కాంత్, శ్రీధర్,భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటిని దెబ్బతీయడానికే ఈ కుట్రలు

### అర్బన్ టీడీపీ నాయకుల ఆగ్రహం -సీనియర్ నాయకులంటూ తల్లి లాంటి పార్టీకి ద్రోహం

### అధిష్టానం ప్రతిదీ గమనిస్తోందన్న నాయకులు -దుష్ప్రచారం చేస్తున్న ఛానళ్ల మీద డిఫరమేషన్ కి సిద్ధం

**అనంతపురం క్రైమ్,**
**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను రాజకీయంగా దెబ్బతీయడానికి గత కొన్ని రోజులుగా కుట్రలు జరుగుతున్నాయని..అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో నగరాధ్యక్షుడు సుధాకర్ యాదవ్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బల్లాపల్లవి, నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ తో పాటు ఇతర టీడీపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఆదివారం రోజు ఎగ్జిబిషన్ వద్ద జరిగిన సంఘటన మీద స్పందించారు. గురు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఎగ్జిబిషన్ వద్దకు వెళ్లిన మాట వాస్తవేమనని.. వారి కుటుంబసభ్యులు లోపల ఉండగా.. వారిని తీసుకొస్తానంటే వెళ్లబోతుండగా అక్కడ సిబ్బంది దురుసగా వ్యవహరించారన్నారు. ఈ క్రమంలో గొడవ జరిగిందని.. ఫక్రుద్దీన్ కుమారులు, అక్కడున్న సిబ్బంది గురుతో పాటు కొందరు వ్యక్తుల మీద దాడి చేశారన్నారు. అదే రోజు వారు పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాకుండా ఎం.ఎన్.సి కూడా అయిందన్నారు. అయితే ఈ విషయంలో పోలీసులు చర్యలు తీసుకుంటారన్న




ఉద్దేశ్యంతో ఉదయానికి మా పార్టీలో కొందరు సీనియర్ నాయకుల స్క్రిప్ట్ ప్రకారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారన్నారు. ఎమ్మెల్యేతో పాటు గంగారాం పేరును ఉద్దేశ్యపూర్వకంగా ఇందులోకి లాగారన్నారు. పైగా డబ్బులు డిమాండ్ చేసినట్టు చెప్పడం చాలా ఆశ్చర్యం కల్గించిందన్నారు.

**ఎమ్మెల్యేపై ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం**

ఎమ్మెల్యే ఎగ్జిబిషన్ ను అడ్డుకోవడం నిజమైతే..ఇంత స్వేచ్ఛగా అది ఎలా నడుస్తోందన్నారు. డబ్బులు డిమాండ్ చేసింది నిజమైతే ఇందుకు సంబంధించిన ఆధారాలు చూపించాలన్నారు. ఇవన్నీ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని, రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేక చేస్తున్న కుట్రలన్నారు. పైగా ఎమ్మెల్యేకి అన్ని విషయాల్లో తోడుగా ఉన్న గంగారాం పేరును అవసరంగా లాగుతున్నారన్నారు. ఆయనకు ఏమాత్రం సంబంధలేని అంశాలను కూడా ఆపాదిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అందుబాటులో లేని సమయంలో పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఏ అవసరం వచ్చినా గంగారాం చూసుకుంటున్నారన్నారు. వాస్తవాలు ఏంటన్నది తెలుసుకోకుండా సాక్షి పత్రిక, మీడియాతో పాటు వైఎస్ఆర్ ఛానల్ ఎమ్మెల్యేపై ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వైసీపీకి వారు మేలు చేయాలనుకుంటే చేయవచ్చు కానీ..ఎమ్మెల్యేపై ఇలాంటి లేని అంశాలను ఆపాదిస్తే ఊరుకోమన్నారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు డిఫరమేషన్ కూడా వేస్తామన్నారు.

**మరోసారి అవాక్కులు పేలితే ఊరుకునే ప్రసక్తే లేదు**

జాతీయ నాయకులుగా చెప్పుకుంటున్న నాయకులు తల్లి పాలు తాగి రొమ్ములు గుద్దినట్టుగా పార్టీకి నష్టం చేస్తున్నారన్నారు. ఇలాంటివన్నీ పార్టీ అధిష్టానం నిశితంగా గమనిస్తోందన్నారు. మరోసారి ఇలాంటి అవాక్కులు చవాక్కులు పేలితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఎమ్మెల్యే పై మీరు చేస్తున్న కుట్రలు సాగనివ్వమని.. వచ్చే ఎన్నికల్లో 50డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో విజయం సాధిస్తామని టీడీపీ నాయకులు అన్నారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, క్లస్టర్స్ సాకే లక్ష్మీనరసింహ, దలవాయి వెంకటనారాయణ, గోపాల్ గౌడ్, వన్నురప్ప, కేశవ నాయుడు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, కో క్లస్టర్లు మోహన్ కుమార్, లక్ష్మీ నాయుడమ్మ, టిడిపి నాయకులు మధు, రామలింగం, అమర్ యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కంది పంటరైతులకు క్వింటాలుకి పదివేల రూపాయలు కనీసం మద్దతు ధర తక్షణమే కల్పించాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏపీ రైతు సంఘం డిమాండ్




**కర్నూలు ప్రతినిధి, జనవరి 13, ( రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్,రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున కర్నూలు మార్కెట్ యార్డ్ నందు కందులను పరిశీలించి ఒక క్వింటాకు కనీసం మద్దతు ధర 10 వేల రూపాయల ప్రకారం ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథంగారు మాట్లాడుతూమార్కెట్ యార్డులో కందులను పరిశీలించి మద్దతు ధర కింటాకు 10000 రూపాయలు కనీస మద్దతు ధర రైతులకు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగనాథం డిమాండ్ చేశారు ప్రభుత్వం క్వింటాకు 8000 ప్రకారం కొనుగోలు చేయాలని ప్రకటించిన కూడా మార్కెట్లో 6,500 నుంచి 7000 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఇది చాలా దారుణమైన విషయం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి . రైతుల కందులను క్వింటాలుకు 10 వేల రూపాయలకు చొప్పున కొనుగోలు చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్లో నష్టపైన రైతులను ఆదుకోవాలని అలాగే రైతులు. ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాల వల్ల రైతులు పంటలు తీవ్రంగా నష్టపోయి అప్పుల్లో కూరుకుపోయారని కాబట్టి బ్యాంకుల్లో రైతులను తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి వైపు ప్రదర్శిస్తున్న కూటమి ప్రభుత్వంపై రైతులు తిరగబడక ముందే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో . సిపిఐ ఓర్వకల్ మండల కార్యదర్శి రమేష్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు, రైతులు వాసు. శీను రాజు, వెంకటేష్, పాల్గొన్నారు

# తెలుగు లోగిళ్లలో భోగి.. భాగ్యం!

విజయవాడ,**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):** భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రత ఇపండగకూ పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి,సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందనే ప్రచారం ఉంది. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగు తుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు



చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి సాధారణంగా చలి మంటలను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాసకోశకు సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవము అని. ఆనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంతో విసుగు కలిగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందినది. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొందినది కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్నది. తర్వాతు రీఫ్యా నుంచి మకర మాసం వస్తున్నది సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తీ జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొందినది.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి వ ం ట ల ం అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు, అందుచేత ఈ పళ్ళను భోగి పళ్ళు అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్నీ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట కొరకు సాగుభూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు, ఆనవాయితీగా భోగి రోజున పులకేయడాన్ని భోగి పులక అంటారు.

## భోగి పళ్లు పోయడం తెలుగువారి ఆచారం
## పిల్లల్లో గ్రహపీడ పోవాలనే భోగి పళ్ల వ్యవహారం

:తెలుగు ప్రజలు జరుపుకొనే ముఖ్యమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగను మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకొంటారు. ఈ మూడు రోజుల్లో తొలి రోజును భోగి పండుగగా.. రెండో రోజును మకర సంక్రాంతి పండుగగా.. మూడో రోజును కనుమ పండుగగా పిలుస్తారు. అయితే.. ఈ భోగి పండుగ రోజు ఆచరించే ప్రధానమైన ఆచారాల్లో భోగి మంటలు వేయడమే కాకుండా భోగి పళ్లు పోయడం కూడా ఉంటుంది. భోగి పండుగ రోజు సాయంత్రం పెద్దలు తమ ఇంట్లోని ఐదు లేదా ఆరేళ్లలోపు చిన్నారుల తలపై రేగుపళ్లు పోస్తారు. వీటినే భోగి పళ్లు అంటారు. ఈ భోగి పండ్ల కోసం రేగు పండ్లు, చెరుకు గడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణెళిలు తీసుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శనగలు, చిటికెడు పసుపు, కొన్ని బియ్యం కూడా కలుపుతారు. ఈ భోగి పండుగ రోజున సాయంత్రం పూట చుట్టుపక్కల ఉండే పెద్దవాళ్లను పిలిచి వారితో పిల్లలకు దిష్టి తీయిస్తారు. గుప్పిట నిండా భోగి పళ్లు తీసుకుని మూడుసార్లు పిల్లల చుట్టూ తిప్పి తలపై పోస్తారు. వాటిని పిల్లలు ఆనందంగా ఏరుకుంటారు.భోగి పీడ తొలగాలంటే శాస్త్రం ఒక ఉపదేశం చేసింది. అదేమిటంటే.. చెరుకు ముక్కలు, రేగు పండ్లు, పైసలు ఈ మూడింటిని కలిపి చిన్న పిల్లల్ని కూర్చోబెట్టి దిగదుడుపు తీసి తలపై నుంచి కిందకి వదిలేస్తారు. ఇలా చేయడం వల్ల భోగి పీడ తొలగిపోయి.. వాళ్లు భోగం అనుభవించడానికి కావల్సిన శక్తిని పొందుతారని నమ్మిక. సాధారణంగా చిన్న పిల్లలకు నర దృష్టి , గ్రహపీడ కలుగుతూ ఉంటుంది. చిన్న పిల్లల తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. కాబట్టి తలపై భోగి పండ్లు పోసి ఆ బ్రహ్మరంధ్రాన్ని ప్రేరేపితం చేస్తే పిల్లల్లో జ్ఞానం పెరుగుతుంది. అంతే కాకుండా భోగి పండ్లను విష్ణుమూర్తి స్వరూపంగా భావిస్తారు. కాబట్టి రేగి పళ్ళు పిల్లల తలపై పోయడం వల్ల శ్రీమన్నారాయణుడి ఆశీస్సులు లభిస్తాయని, పిల్లలపై ఉన్న చెడు దృష్టి తొలిగిపోతుందని చెబుతారు. అంతే కాకుండా సూర్యభగవానుడి ఆశీస్సులు పిల్లలకి ఉండాలనే సూచనగా కూడా ఈ భోగి పళ్లు పోస్తారు. ఇంకా రేగు పళ్ళతో పాటు బంతిపూల రెక్కలని కూడా వాడటం వల్ల పిల్లల చుట్టుపక్కల ఉండే క్రిములు మాయమైపోతాయట. క్రిములను చంపడమేనది బంతిపూలకి ఉన్న ప్రాథమిక లక్షణంగా చెబుతారు. అంతే కాకుండా చర్మ సంబంధమైన వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించే లక్షణం కూడా వీటికి ఉంటుందట



# విగ్రహ రూపంలో ఉన్న స్వామిని పరిణమాడిన గోదాదేవి

**నేడు శ్రీరంగంలో అత్యంత వైభవంగా గోదా కళ్యాణం**

శ్రీరంగం,**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):** తిరుప్పావై, గోదాదేవి కళ్యాణానికి తమిళనాడులోని శ్రీరంగం విశేష ప్రాధన్యం ఉంది. మిగతా కళ్యాణాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణానికి ఒక విశేషం ఉంది. అన్ని కళ్యాణోత్సవాలతో స్వామికి వైభవం ఉంటే గోదా రంగనాథుల కళ్యాణంలో మాత్రం వైభవం అంతా అమ్మ గోదా దేవికే ఉంటుంది. విష్ణుచిత్తుని కూతరుగా పెరిగిన అమ్మవారు శ్రీరంగనాధుడిని వలచి వరించి స్వామిలో ఐక్యం చెందిన ఇతిహాస పురాణం ఉంది. మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల గోదా కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదా దేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి నిత్యం ఆచరించి తెలియచేసిన కీర్తనలే తిరుప్పావై పాశురాలుగా ప్రసిద్ది చెందాయి. సీతమ్మ రామచంద్రుణ్ణి వివాహమాడి ఊరుకుంది, పద్మావతి అమ్మవారు శ్రీనివాసున్ని వివాహమాడి ఊరుకుంది, కానీ గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. ఆ వైభవమే తిరుప్పావైగా నెలరోజులు సాగిన తరవాత భోగి రోజు గోదాకళ్యాణంతో ముగిస్తారు. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదలగలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. మూడు పనులు చేసి విగ్రహరూపంలో ఉండే భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అవి కృష్ణమ్ ఉద్బోధ్య, కృష్ణమ్ అధ్యాపయంతి మరియూ 'కృష్ణమ్ బలాత్కృత్య భూంక్తే'. ఆయన ఏమి ఉలకకుండా పడుకుంటే మేల్కొల్పింది. చిన్న పిల్లవాడికి బెత్తం చూపి పాఠం చెప్పినట్లుగా, మనల్ని బాగుచేయడానికి, మనం తెలుసుకోవలసిన విషయాలని మనకి ఆయన ఎట్లా తెలిసేట్టు చేయాలో ఆయనకి పాఠాలు నేర్పింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బందించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆండాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు



తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీదికి చిత్ర వీది అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాగమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా శ్రీవిల్లిపుత్తూరులో కలిసి ఉన్నాడు. శ్రీరంగనాథున్ని వివాహమాడటంతో సీతారాములకే ఇలవేల్పు అయ్యింది. సీతారాములకి తరువాతి కాలంలో అవతరించినా వారికి ఇలవేల్పు అవడం అమ్మ గొప్పతనం. ఈ సందర్భంగా శ్రీరంగంలో గోదా కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

# నేటితో ముగియనున్న ధనుర్మాస వ్రతం
## నెలరోజులుగా వైష్ణవాలయాల్లో తిరుప్పావై పఠనం

తిరుమల,**జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):** సూర్యుడు ఏడాదిలో ప్రతి నెలా ఒక్కో రాశిలో సంచరిస్తుంటాడు. సౌరమానం ప్రకారం సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ నెలను ఆ రాశి పేరుతో పిలుస్తారు. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించి మళ్లీ మకర రాశిలోకి వెళ్లే వరకూ ఉన్న సమయమే ధనుర్మాసం. దక్షిణాయనం దేవతలకు రాత్రి. ఉత్తరాయణం పగలు. ఉత్తరాయణం ముందు వచ్చే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ సమయం. సూర్యదేవుడు ధనుస్సురాశిలో ప్రవేశించడంతో మొదలై భోగిపండుగ రోజువరకూ, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించేంతవరకూ ఉండే మాసం ధనుర్మాసంగా ఆచరించారు. వైష్ణవ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసం ఇది. అందుకు గత నెల రోజులుగా వైష్ణవాలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు సాగాయి. భోగిరోజు గోదా కళ్యాణంతో ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదాదేవి రచించిన 'తిరుప్పావై' ని ఈ మాసం రోజులు పఠించారు. ముఖ్యంగా కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల రోజులు సుప్రభాతానికి బదులుగా తిరుప్పావైని పఠించారు. అటువంటి పవిత్రమైన ధనుర్మాసంలో శ్రీమహావిష్ణువును 'మధుసూదనుడు' అనే పేరుతో పూజించడం ఆనవాయితీ. శ్రీరగంలో ధనుర్మాస ఉత్సవాలకు ప్రత్యేకత ఉంది. అక్కడి శ్రీరంగనాథుడి కోవెలలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాసం మొత్తం ఇంటి ముందు ఆవుపేడను కలిపిన నీటిని చల్లి బియ్యపుపిండితో అందమైన



ముగ్గులు పెట్టి, ముగ్గుల మధ్యలో ఆవు పేడతో చేసి, పసుపు, కుంకుమలు, వివిధ పూలను అలంకరించిన గొబ్బిళ్ళను ఉంచాలి. ఈ విధంగా చేయడం వల్ల కన్యకు మంచి భర్త లభిస్తాడు, సౌభాగ్యం కలకాలం వర్ధిల్లుతుంది అని నమ్మకం. గోదాదేవి కల్యాణం, కాత్యాయని, శ్రీవ్రతం చేస్తే సకలశుభాలు కలుగుతాయని భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున నిద్రలేచి భక్తిశ్రద్ధలతో ప్రతిమను తయారుచేసి నారాయణుడి ఆవాహన పూజలు చేస్తారు. రోజూ పూజకు పంచామృత స్నానం, తులసి దళాలతో అర్చన, నైవేద్యాలుగా నెయ్యి, బియ్యం, బెల్లం, మిరియాలు, పెసరపప్పు, పొంగలి, జీలకర్ర వేసి తయారు చేసిన నైవేద్యాన్ని సమర్పించాలి. ధనుర్మాసం ప్రారంభమైన నాటి నుంచి పక్షం రోజులు ఈ నైవేద్యాలను, మిగిలిన పక్షం రోజులు దద్ధోజనాన్ని నైవేద్యంగా సమర్పించాలి. సూత, శౌనకాది మహామునులు వ్రత విధానాన్ని బోధించినట్లు పురాణాలు వెల్లడిస్తున్నాయి. ధనస్సు సంక్రమణం మొదలు మకర సంక్రమణం వరకు వ్రతాన్ని ఆచరిస్తారు. దీనిని కాత్యాయనీ వ్రతంగా కొందరు ఆచరిస్తారు. ధనుర్మాసంలో గోదారంగనాథ స్వామిని ఆరాధించడం మూలంగా సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ మాసంలో పాశురాలను చదవడం వల్ల ఎంతో పుణ్యఫలం లభిస్తోంది. ధనుర్మాస వ్రతం ఆచరించడం వలన చాలా పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. మాసం రోజులు భగవంతుడిని ఆరాధించి పుణ్య ఫలాలను పొందాలని పండితులు సూచిస్తున్నారు

# గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలి

## కేసీ కెనాల్, ఎల్ఎల్సీ, ఆర్డీఎస్ ప్రాజెక్టుల ఆయకట్టులకు బరోసా కల్పించాలి



**నంద్యాల జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):** గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టి కేసీ కెనాల్, తుంగభద్ర దిగువ కాలువ (ఎల్ఎల్సీ), ఆర్డీఎస్ (తెలంగాణ) ఆయకట్లను పరిరక్షించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామి రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను వివరిస్తూ వ్రాసిన ఉత్తరాన్ని ముఖ్యమంత్రికి పంపించినట్టుగా బొజ్జా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతి పురాతన సాగునీటి వ్యవస్థగా, ప్రపంచ వారసత్వ సాగునీటి నిర్మాణంగా గుర్తింపు పొందిన కర్నూలు -- కడప కెనాల్ (కేసీ కెనాల్) ద్వారా 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిచాల్సి ఉందని తెలిపారు. అలాగే ఎల్ఎల్సీ, ఆర్డీఎస్ ప్రాజెక్టులు రాయలసీమ పశ్చిమ కర్నూలు ప్రాంతం మరియు తెలంగాణలోని కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీటికి ప్రధాన ఆధారాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న కర్నూలు నగరం, పశ్చిమ ప్రాంత లక్షలాది ప్రజలకు ఈ గుండ్రేవుల నిర్మాణం ద్వారా శాశ్వతంగా త్రాగునీటి సమస్యను నిర్మూలించవచ్చని లేఖలో పేర్కొన్నారు. తుంగభద్ర రిజర్వాయర్లో తీవ్రమైన పూడిక కారణంగా నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం, వాతావరణ మార్పుల ప్రభావంతో వర్షాల స్వరూపం మారడం, తగిన స్థాయిలో నీరు నిలువ చేసుకునే రిజర్వాయర్ వసతులు లేని కారణంగా రైతులకు సాగునీటి భరోసా లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగునీటి సలహా మండలి సమావేశాల్లో నీటి విడుదల ప్రారంభ తేదీ మాత్రమే చెబుతూ, ఎంతకాలం నీరు అందుతుందో స్పష్టత ఇవ్వలేని పరిస్థితి రైతులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని తెలిపారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి చేసిన కృషితో శాశ్వత పరిష్కారంగా 20 టీఎంసీల సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే డిపిఆర్ కు అనుమతులు సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర విభజన అనంతరం గుండ్రేవుల రిజర్వాయర్ సాధన కోసం సమితి అనేక కార్యక్రమాలు నిర్వహించిందని, ఈ కార్యక్రమాల పరంపరలో భాగంగా వేలాదిమంది ప్రజలతో 2018లో కర్నూలు నుంచి గుండ్రేవుల వరకు రెండు రోజుల పాదయాత్ర నిర్వహించిన తదనంతరం, ఇక్కడి ప్రజల ఆకాంక్షలను గుర్తించి తమరు ఈ ప్రాజెక్టుకు పాలనపరమైన అనుమతిని ఇచ్చి శంకుస్థాపన కార్యక్రమం 2019 లో చేపట్టిన విషయాన్ని కూడా ఆయన లేఖలో చంద్రబాబునాయుడికి గుర్తు చేశారు. 2024 ఎన్నికల సందర్భంగా గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి ప్రజల సాగు, త్రాగునీటి సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారనీ కానీ ఇప్పటివరకు ఈ రిజర్వాయర్ నిర్మాణంలో పురోగతి లేకపోవడం బాధాకరమన్నారు. తుంగభద్ర, కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల ప్రయోజనార్థం సమర్థంగా వినియోగించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు ప్రస్తావిస్తున్న ప్రస్తుత సందర్భాన్ని స్వాగతిస్తూ, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని అత్యున్నత ప్రాధాన్యతతో చేపట్టి, అంతర్రాష్ట్ర సమన్వయంతో, తక్షణ అమలు దిశగా అవసరమైన నిధుల విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాజెక్టు అమలుతో రాయలసీమ, తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలకు చెందిన లక్షలాది ప్రజలకు దీర్ఘకాలిక జల భద్రత, సాగు స్థిరత్వం, సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, పట్నం రాముడు, కొమ్మా శ్రీహరి పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళలకు వచ్చే వివిధ అనారోగ్య సమస్యలపై అవగాహన







**నంద్యాల క్రైం, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని మహిళా కానిస్టేబుల్ ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసుకోకూడదనే ఉద్దేశంతో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఉత్తర్వుల మేరకు మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం ఆధ్వర్యంలో మంగళవారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు మహిళలకు వచ్చే వివిధ రకాల అనారోగ్య సమస్యలపై నంద్యాల పట్టణంలోని డాక్టర్ నర్మదా, డాక్టర్ మాధవి,డాక్టర్ వసుధ రాణి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య డాక్టర్లచే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ల నంద్యాల జిల్లాలో పనిచేయుచున్న మహిళా కానిస్టేబుళ్లు, మహిళ ఏఎస్ఐలు, మహిళా హెడ్ కానిస్టేబుల్ లకు సర్వైకల్ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ సర్వేకల్ క్యాన్సర్ రాకుండా ముందస్తుగా గుర్తించడం కష్టం కావున ప్రతి ఒక్క మహిళ, ప్రతి ఒక్క బాలికలకు వ్యాక్సినేషన్ చేయడం వల్ల సర్వేకల్ క్యాన్సర్ రాకుండా మహిళలు ముందస్తుగానే వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోగలరని తెలియజేశారు. వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావము ఉండదని వారికి అవగాహన కల్పిస్తూ లైఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు హాస్పిటల్ డాక్టర్ అయినటువంటి లక్ష్మీ సౌజన్య కూడా గర్భాశయ ముఖద్వారం పై వచ్చే క్యాన్సర్ వల్ల గుర్తించకపోతే అది మరణానికి కూడా దారి తీయవచ్చునని కానిస్టేబుల్ లకు వివరించడం జరిగింది. మీకు అవగాహన కల్పిస్తే సమాజంలో ప్రతి మహిళ కూడా మీ ద్వారా కూడా అవగాహన కల్పించగలమని నంద్యాల జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ జయరామ్, ఈ అవేర్నెస్ ప్రోగ్రాం నకు సహకరించి నందున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పై సమాచారాన్ని నంద్యాల మహిళా పోలీసు సిబ్బంది (శక్తి టీం )ద్వారా వివిధ పాఠశాలలు కళాశాలలో విద్యార్థినులకు, మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతుందని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం తెలిపారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై కఠిన చర్యలు

**-- జిల్లా రవాణా శాఖ అధికారి.**






**నంద్యాల బ్యూరో, జనవరి 13,(రిపబ్లిక్ న్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా రవాణా శాఖ అధికారి తెలిపారు.గత ఐదు రోజులుగా =+ూ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన Fare Monitoring Teams ద్వారా అన్ని ఆన్లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.=ుజ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్ఠంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24ఐ7 హెల్ప్‌లైన్ నెంబర్ -- 92816 07001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు.ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు.గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన (సంఖ్య) బస్సులపై కేసులు నమోదు చేసి పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధనలు ఉల్లంఘించిన 4 బస్సులపై కేసులు నమోదు చేసి =ం 2,92,000/- జరిమానా విధించినట్లు తెలిపారు.ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి ప్రకటనలో తెలిపారు.

### ఈ నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగ

# అందరి జీవితాల్లో సంతోషాలను నింపాలి

**నంద్యాల జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**



**నంద్యాల క్రైం, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీస్ సిబ్బందికి, ప్రజలకు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మంగళవారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలందరికీ భోగభాగ్యాలను, సుఖసంతోషాలను, అందించాలని, సంక్రాంతి పండుగను తెలుగు సంస్కృతి సాంప్రదాయాలతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా రోడ్లపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మోటార్ సైకిల్ పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, శాంతిభద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# దివ్యాంగులకు సంక్రాంతి సరుకుల పంపిణీ

**అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం సందర్భంగా**

**భవనాసి నాగ మహేష్ సౌజన్యంతో సేవా కార్యక్రమం**







**నంద్యాల బ్యూరో, జనవరి 13,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం సందర్భంగా, లయన్స్ క్లబ్ యువజన విభాగం ఉపాధ్యక్షుడు భవనాశి నాగ హితేష్ పుట్టినరోజు పురస్కరించుకుని, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు, భవనాశి నాగ మహేష్ సౌజన్యంతో, స్థానిక నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన సేవా కార్యక్రమంలో 16 మంది దివ్యాంగ కుటుంబాలకు సంక్రాంతి పండుగ కోసం ఆహార సరకుల కిట్లు అందజేశారు. ముందుగా మెల్విన్ జోన్స్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు, రాష్ట్ర ఐ.ఎమ్.ఎ. మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ స్ఫూర్తి తో నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు. భవనాసి నాగ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా లయన్స్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం రోజు దివ్యాంగులకు సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ల ప్రాంతీయ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్,జిల్లా చైర్మన్ కసెట్టి చంద్రశేఖర్, కోశాధికారి అమిదేల జనార్ధన్, సభ్యులు భవనాసి సాయి శ్రీ హిత్, రామయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా ప్రజలకు భోగి ,సంక్రాంతి శుభాకాంక్షలు

**-నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు.**





**నంద్యాల బ్యూరో, జనవరి 13,(రిపబ్లిక్ న్యూస్):** తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని నంద్యాల జిల్లా నియోజకవర్గ ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు,కూటమి నాయకులకు జనసేన నాయకులకు వీర మహిళలకు కార్మికులకు మరియు పత్రికా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భోగి, సంక్రాంతి,కనుమ పండుగలు ప్రతి ఇంటిలో కాంతిని, ఆనందాన్ని నింపాలని నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు ఆకాంక్షించారు,రైతులు పండించిన పంటలు చేతికి వచ్చి, ధాన్యలక్ష్మితో ఇళ్లు కళకళలాడాలని కోరుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములవుతున్న అధికారుల సేవలను ఆయన కొనియాడారు. నిరంతరం కష్టపడే కార్మిక లోకానికి,నియోజకవర్గ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్న పత్రికా ప్రతినిధులకు పండుగ శుభాకాంక్షలు ప్రత్యేకంగా తెలియజేశారు, నంద్యాల నియోజకవర్గ ప్రజలందరూ ఈ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని మారాసు గురుబాబు పేర్కొన్నారు.




printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com

# సర్దార్ సత్రాన్ని వెతికి పెట్టాలని జిల్లా కలెక్టర్ కు ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్ఞప్తి....



**రాయికల్ పట్టణం జనవరి 13( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల పట్టణం మాదిగ సంఘ భవనం నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లారపు దివాకర్ ఆధ్వర్యంలో లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎఆర్పిఎస్ ఎస్ పి అనుబంధ సంఘ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, మాదిగ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై వారు మాట్లాడుతూ ఈ దేశ మొదటి హెూమం శాఖ మంత్రి దివంగత నేత సర్దార్ వల్లబాయ్ పటేల్ పేరు మీద ఏర్పడ్డ సత్రం జగిత్యాల లో కనుమరుగైతుందనీ, దీనిని కాపాడవలసిన బాధ్యత జిల్లా కలెక్టర్ అదేవిధంగా ప్రజాప్రతినిధులపై ఉన్నదనీ ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే,అధికార ప్రతిపక్ష నాయకులు అన్ని పార్టీల వారు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడవలసిన బాధ్యత తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పక్షాన మేము విజ్ఞప్తి చేస్తున్నాం. పెద్దలు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి 100 కోట్ల ప్రభుత్వ భూమి, పెట్రోల్ బంకు కబ్జాకు గురైందని ప్రెస్ మీట్ పెట్టి ఈ సమాజానికి జగిత్యాల పట్టణ ప్రజలకు జగిత్యాల జిల్లా ప్రజానీకానికి మున్సిపాలిటీ మరియు కలెక్టర్ కి ప్రభుత్వానికి కళ్ళు తెరిచే విధంగా మీరు తెలియజేయడం జరిగింది. ఈ విషయంలో ఎమ్మార్పీఎస్ మీ పక్షాన అండగా నిలబడుతుందని తెలియజేస్తున్నాం ఈ జగిత్యాలలో అత్యంత రాజకీయ చరిత్రలో అనుభవం కలిగిన మీరు సర్దార్ సత్రం విషయంలో కూడా ప్రెస్ మీట్ పెట్టి ఈ జగిత్యాల ప్రజానీకానికి అన్ని వర్గాల ప్రజలకు జిల్లా కలెక్టర్ గారికి మున్సిపల్ అధికారులకు తెలిసే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రాజకీయ నాయకులు అలసత్వం ప్రదర్శిస్తే ప్రజల ఆస్తిని కాపాడడంలో భాగంగాప్రజల పక్షాన పోరాడే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లి వారి నాయకత్వంలో ప్రజల ఆస్తిని ప్రభుత్వ ఆస్తులను కాపాడే విధంగా పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధపడతామని సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మహిళా నాయకురాలు శనిగరపు కాంతక్క మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ ఎమ్మార్పీఎస్. ఉపాధ్యక్షులు.బొల్లె అనిల్ మాదిగ,జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు మాదిగ,నియోజక వర్గ ఇంచార్జి సునీల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శాలువ లాతో సత్కరించిన బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ భోగ శ్రావణి



**రాయికల్ పట్టణం జనవరి 13( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో విజయం సాధించిన అధ్యక్షులు మరియు కార్యవర్గం సభ్యులు ఈ రోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణిని మర్యాదపూర్వకంగా కలవగా నూతనగా ఎన్నికైన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన డాక్టర్ బోగ శ్రావణిప్రవీణ్
అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబిర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అను మల్ల కృష్ణ హరి మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా , జగిత్యాల పట్టణ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మున్సిపాలిటీలో 13084 ఓటర్లు




**రాయికల్ పట్టణం జనవరి13( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు తుది ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. రాయికల్ మున్సిపాలిటీలో మొత్తం 13వేల84 మంది ఓటర్లు ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తెలిపారు రాయికల్ పట్టణంలో మొత్తం 12 వార్డులు ఉండగా. 6,157 మంది పురుష ఓటర్లు. 6927 మంది మహిళా ఓటర్లు ఉన్నరు వార్డుల వారిగా 1 వార్డ్ లొ 1158 ఓటర్లు 2వార్డులో1179ఓటర్లు 3 వార్డ్ లొ1095ఓటర్లు 4వార్డో 1150 ఓటర్లు 5వార్డులో 972ఓటర్లు 6వార్డులో 1036ఓటర్లు 7వార్డ్ లో 1003ఓటర్లు 8వార్డులో 1148ఓటర్లు 9వార్డ్ లో 1072ఓటర్లు 10వార్డులో 1135 ఓటర్లు 11వార్డులో 1095ఓటర్లు 12వార్డులో 1041ఓటర్లు వున్నారు అని మొత్తం 13084 ఓటర్లువున్నారని కమిషనర్ మనోహర్ గౌడ్ ముసాయిదా జాబితాను విడుదల చేసారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ పురుషుల కన్నా మహిళలు ఎక్కువ శాతం ఓటర్లు ఉన్నారని తెలిపారు

# సీఎం టార్చ్ ర్యాలీ ని ప్రారంభించిన రాయికల్ తాసిల్దార్ నాగార్జున



**రాయికల్ పట్టణం జనవరి 13( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న సీఎం కప్ లో భాగంగా టార్చ్ ర్యాలీ నీ జగిత్యాల జిల్లా రవికుమార్ అధ్యక్షులు విశ్వప్రసాద్ రాయికల్ మండలం తాసిల్దార్ నాగార్జున గారు,ఎంపీడీఓ చిరంజీవిగారు, ఎస్సై సుధీర్ రావు ,ఎంపీవో సుష్మ పద్మయ్య మండల విద్యాధికారి రాఘవులు గారి సమక్షంలో మండల అర్బన్ ఇంచార్జ్ పీడీ పుర్రె రమేశ్ , పారిపెల్లి గంగాధర్ గారికి అందజేశారు ఈ ర్యాలీలో మండల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ , రాజేశ్ విద్యార్థులు,ప్రజాప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు,యూత్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## చౌటకూర్ గ్రామ సర్పంచిగా గత నెల రోజుల క్రితం

# పార్కల రామ్ రెడ్డి బాధ్యతలు

**- వెంటనే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ**

**- జనవరి 13 ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని గ్రామ ప్రజలందరితో కలిసి ఆయన చేసిన పను లను ప్రారంభించడం జరిగింది**









**ఆందోల్ ప్రతినిధి జనవరి 13( రిపబ్లిక్ న్యూస్)**
చౌటకుర్ గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి తాను సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన నుంచి గ్రామంలో ఉన్న చిన్న పెద్ద వయసుతో సంబంధం లేకుండా అందరితో కలిసి మెలిసి ఉంటూ సోదర భావంతో ఉదయం లేవగానే గ్రామంలో కలియ తిరుగుతూ ఎక్కడ సమస్య వస్తే అక్కడ అప్పుడే స్పందించి సమస్యను పరిష్కరించే రీతిలో ఆయన నిమగ్నమయ్యారు అందులో భాగంగానే గత నెల రోజుల నుంచి చేపట్టినటువంటి గ్రామంలో స్ట్రీట్ లైట్ పోల్స్ ఒక పోల్ లక్ష రూపాయల వ్యయంతో గ్రామంలో ఆరు నియమించడం జరిగింది అదేవిధంగా గ్రామంలో మంచినీటి సమస్య కొరత ఉందని ఆయన దృష్టికి రాగానే గ్రామంలో ఐదు బోర్లు వేయించడం జరిగింది అదే కాకుండా డ్రైనేజీ మురికి కాల్వలను నిర్మించడంలో ముందంజలోఅడిగేస్తా ఉన్నాడు గ్రామంలో ఉన్న వాడు సభ్యుల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో ఆయన చేసే పనిలో అందరూ తోడై ఉంటున్నారు ఈరోజు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ పెద్దల సమక్షంలో డప్పు చప్పుల తో అంగరంగ వైభవంగా స్ట్రీట్ లైట్ ఓపెనింగ్ అదే మాదిరిగా తను బోర్లు పైప్ లైనింగ్ తో పాటు ట్యాంకర్లు ఫీట్ చేసి ప్రజలకు సౌకర్యమైన విధంగా చేపట్టి గ్రామపంచాయతీ ఆవరణ నుంచి మొదలుకొన్న కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం వరకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి అక్కడున్నటువంటి స్ట్రీట్ లైట్ ను ఓపెన్ చేసి స్కూలు ప్రాంగణంలోకి వెళ్లి అక్కడ మంచినీటి వాటర్ ను ఓపెన్ చేసి వస్తు గ్రామాల్లో ఎన్ని స్ట్రీట్ లైట్లు ఉన్నాయో అవి ఓపెన్ చేస్తూ ప్రజలకు మనోధైర్యాన్నిస్తూ తన బర్డే కార్యక్రమం ఏర్పాటు చేసిన స్థలానికి చేరుకొని తన ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా బర్డే కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు వచ్చిన వారికి అందరికీ భోజన సదుపాయాలు అన్ని రకాలుగా తన ట్రస్టు నాయకులు ఎవరికి ఇబ్బంది కలగకుండా చూసుకోవడం చాలా సంతోషంగా గ్రామ ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు చిన్నలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేశారు









# జగిత్యాల్ లొ జనసేన పార్టీ బలోపేతంపై సమావేశం.

**నిజామాబాద్ ఇన్చార్జి మచ్చ సుధాకర్**





**రాయికల్ పట్టణం జనవరి 13( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా తెలంగాణలోని రానున్న మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుంది అని అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసింది
ఈ సందర్భంగా తెలంగాణ జనసేన పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి జనసేన పార్టీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మచ్చ సుధాకర్ ఇన్చార్జి బెక్కశీ జనార్ధన్ అధ్యక్షతన జగిత్యాల నియోజకవర్గం నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పోటీ సాధ్యసాధ్యాయులు పార్టీ బలోపేతంపై చర్చించారు
ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే విధంగా పార్టీ విధివిధానాలు సిద్ధాంతాలపై కృషి చేయాలి అని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు
ఈ కార్యక్రమంలో జగిత్యాల జనసేన పార్టీ ఇన్చార్జి బెక్కం జనార్దన్. జగిత్యాల పట్టణ కమిటీ అధ్యక్షులు చింత సుధీర్. పట్టణ సెక్రెటరీ గట్ల శ్రీకర్. ఠాగూర్ కిరణ్ సింగ్. రూరల్ మండల అధ్యక్షులు బొల్లి రాము. సారంగాపూర్ మండలం జైపాల్. రాయికల్ మండలం సభ్యులు బత్తిని బాబు. సందెల అవినాష్. మహేష్. ఊరెడి రాజ్యం. గంగాధరి గంగాధర్. మారంపల్లి రాజశేఖర్. జగిత్యాల పట్టణ వీర మహిళలు విజయ. పావని. ప్రత్యూష. రజిని. మౌనిక. తదితరులు పాల్గొన్నారు.

# “దొంగనే వెళ్లి దొంగ దొంగ అని అరవడంలా” వుంది

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ఆరోపణ**



**రాయికల్ పట్టణం జనవరి13( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి మీడియా సమావేశం నిర్వహించారు
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
జగిత్యాల నియోజక వర్గంలోని జగిత్యాల, రాయికల్ రెండు మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బిజెపి పార్టీ పని చేస్తుందన్నారు
మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాక కన్వర్షన్ పాలిటిక్స్‌కు సంబంధించిన అసలు బాగోతం బయటపడుతుందని వ్యాఖ్యానించారు
ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏ పార్టీ బీ--ఫామ్ ఇవ్వబోతున్నారు?
ఏ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయబోతున్నారు?
ఈ విషయంలో ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు
ఎమ్మెల్యే ప్రజల నాయకుడు కాదని, తన కోసం పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారుల నాయకుడిగా మారారని విమర్శించారు
గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీలతోనే కొనసాగిన ఎమ్మెల్యే, యావరు రోడ్డుల అంశాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు
యావరు రోడ్డు విషయంలో ఎమ్మెల్యే తన వైఖరిని స్టాండ్ స్పష్టంగా ప్రకటించాలని డాక్టర్ బోగ శ్రావణి డిమాండ్ చేశారు
మున్సిపల్ ఓటర్ ముసాయిదాలో జరిగిన అవకతవకలపై ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడం---“దొంగనే వెళ్లి దొంగ దొంగ అని అరవడంలా” ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు
మున్సిపల్ ఓటర్ ముసాయిదా, వార్డుల విభజన, రిజర్వేషన్ ప్రక్రియను పూర్తిగా శాస్త్రీయంగా, రాజకీయాలకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు
జగిత్యాలలో కొంత మంది నాయకులు అర్ధరాత్రి వేళ మున్సిపల్ కార్యాలయంలో కూర్చుని మార్పులు--చేర్పులు చేస్తున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు
ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు
మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను బలపరుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించి, జగిత్యాల మున్సిపాలిటీలో కాషాయ జెండా ఎగరవేసే దిశగా పార్టీ శ్రేణులు సమష్టిగా పని చేస్తాయని డాక్టర్ బోగ శ్రావణి గారు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అను మల్ల కృష్ణ హరి,జగిత్యాల పట్టణ ఆముదరాజు, సిరికొండ రాజన్న,ముద్దం రాము, మ్యాన మహేష్,పవన్ సింగ్, మేడిపల్లి పుష్ప రెడ్డి, చందా రాధా కిషన్, దూరిశెట్టి మమత,గడ్డల లక్ష్మి, సింగం పద్మ, మామిడాల కవిత, కడార్ల లావణ్య, చైన్నడి మధురిమ మరియు పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు